Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక : 39 | పేజీలు 8 | వెల : 5 | మంగళవారం 05 ఆగస్టు 2025






# మద్యం ఆదాయమే కాదు... ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యం

**గత ప్రభుత్వంలో నాణ్యతలేని మద్యంతో ప్రజల ప్రాణాలు హరించారు.**

**మద్యం పాలసీపై అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష**

అమరావతి: మద్యం పాలసీ అనగానే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా ఆదాయం గురించి చూస్తాయని... కానీ మద్యం పాలసీ అంటే ఆదాయమే కాదని.. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉన్న మద్యం ద్వారా మద్యం వినియోగదారుల ఆరోగ్యాన్ని చాలా వరకు కాపాడవచ్చని సీఎం అన్నారు. మద్యం పాలసీ అంటే ఆదాయం మాత్రమే అని భావించొద్దని...ప్రజల ఆరోగ్యాలు ప్రధానమైన అంశమనే విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం కారణంగా కొన్ని లక్షల కుటుంబాలు నష్టపోయాయన్న విషయాన్ని సీఎం గుర్తుచేశారు. పేదల ఇల్లు, ఒల్లు గుల్ల కాకుండా చూడాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. సోమవారం సీఎం చంద్రబాబు సచివాలయంలో ఆబ్కారీ శాఖపై రివ్యూ చేశారు. మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ప్రస్తుతం ఉన్న బార్ పాలసీ గడువు తీరడంతో.... సెప్టెంబర్ 1 నుంచి కొత్త పాలసీ రావాల్సి ఉంది. అధికారులు సీఎంకు కొత్త పాలసీపై ప్రతిపాదనలు వివరించారు. మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదిక, ప్రతిపాదనల ఆధారంగా కొత్త పాలసీకి రూపకల్పన చేసినట్లు- సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 840 బార్లు ఉన్నాయి. కొత్త పాలసీలో లాటరీ పద్ధతి ద్వారా బార్లకు అనుమతులు ఇస్తారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ.55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ.75 లక్షల చొప్పున లైసెన్స్ ఫీజు ఏడాదికి పెట్టాలనే సూచన మంత్రివర్గ ఉప సంఘం నుంచి వచ్చింది. కొత్త పాలసీలో అప్లికేషన్ ఫీజ్, లైసెన్స్ ఫీజు ద్వారా రూ.700 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ప్రతి బార్ కు కనీసం 4 అప్లికేషన్లు రావాలనే నిబంధనను పెట్టనున్నారు. బార్ పాలసీలో కూడా గీత కులాలకు 10 శాతం బార్లు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. లిక్కర్ షాపుల్లో ఎలా అయితే 10 శాతం వారికి ఇచ్చారో...అదే విధంగా బార్లలో కూడా ఆ వర్గాలకు బార్లు కేటాయించనున్నారు. పొరుగు రాష్ట్రాల పరిధిలో సరిహద్దుల్లో లిక్కర్ సేల్స్ పెరగడానికి గల కారణాలు కూడా అధికారులు సీఎంకు వివరించారు. ఏపీలో రేట్లు తగ్గడం, అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడం, నాణ్యమైన మద్యం దొరకడంతో మన రాష్ట్రానికి చెందిన మద్యం వినియోగదారులు ఇక్కడే మద్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. దీంతో మన దగ్గర సరిహద్దు ప్రాంతాల్లోని లిక్కర్ షాపుల్లో సేల్స్ పెరగగా.... పొరుగు రాష్ట్రాల్లో సేల్స్ తగ్గాయని అధికారులు తెలిపారు.



రాజకీయాల్లో లోపించిన విలువలు

శతజయంతి ఉత్సవాల్లో సిఎం చంద్రబాబు

# గాంధీజీ ఆశయాలకు కట్టుబడ్డ మండలి

అమరావతి: ఒకప్పుడు విలువలతో కూడిన రాజకీయాలు చూశానని.. కానీ ప్రస్తుతం రాజకీయాలు చూస్తుంటే బాధేస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం విజయవాడలో మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లైట్ హౌస్ ఇన్ ది స్ట్రామ్ పుస్తకాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. దివి సీమ గాంధీగా మండల వెంకట కృష్ణారావు ప్రజల గుండెల్లో ఉండిపోయారన్నారు. మండల వెంకట కృష్ణారావుతో కలిసి తాను ఎమ్మెల్యేగా పని చేశానని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. గాంధీజీ ఆశయాలను తూచా తప్పకుండా ఆచరించిన వ్యక్తి మండల కృష్ణారావు అని ఆయన పేర్కొన్నారు. ఎందరో మహానుభావులకు నిలయం కృష్ణాజిల్లా అని చెప్పారు. సమాజానికి ఎక్కడ ఇబ్బంది వచ్చినా తనకు వచ్చిన ఇబ్బందిగా భావించి పని చేసిన వ్యక్తి మండలి వెంకట కృష్ణారావు అని తెలిపారు.



## కేవలం బిసిలకే 42శాతం రిజర్వేషన్లు

10శాతం ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించం

తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు



## నల్లగొండలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం

ఇందిరాభవన్‌గా నామకరణం

ఫోన్ చేసి అభినందించిన సిఎం

జాగృతి కవిత ఎవరో తెలియదు

కవిత బిసి రిజర్వేషన్ల ధర్నా ఓ జోక్

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్య



# కాంగ్రెస్ దుష్ప్రచార్ని ఎండగట్టాలి

కాళేశ్వరం కాంగ్రెస్ కమిషన్

కొందరిని అరెస్ట్ చేసిన భయపడేది లేదు

పార్టీ శ్రేణులకు కెసిఆర్ పిలుపు

2లో..



## కాళేశ్వరం అప్పులపై వడ్డీ తగ్గించే అంశం

ప్రాజెక్టు పూర్తి చేస్తే పరిశీలిస్తామన్న కేంద్రం

లోక్‌సభలో ఎంపి చామల ప్రశ్నకు సమాధానం



# మహానగరంలో జోరు వాన

**తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు**

**హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన**

**నాలాలు పొంగి పొర్లడంతో ట్రాఫిక్ జామ్**

**అవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరిక**

హైదరాబాద్: కొన్నిరోజులుగా వర్షాలు లేక పంటలు ఎండుతున్న రైతులకు వాతావరణం చల్లటి జల్లులకబురు చెప్పింది. సోమవారం తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్‌లో కుండపోత వాన కురవటంతో రాష్ట్రం అంతటా విస్తరించే అవకాశం ఉందని ముందుగా వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అనుకున్నట్లుగానే వర్షాలు రాష్ట్రం అంతటా విస్తరించాయి. పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తుంటే..

మరికొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండటం రైతులకు కాస్త ఊరటనిచ్చు అశంమని చెప్పవచ్చు.

## కేవలం బిసిలకే 42శాతం రిజర్వేషన్లు

హైదరాబాద్: కేవలం బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే భాజపా పూర్తి మద్దతిస్తుందని తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. ఇందులో ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించబోమని అన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. దిల్లీలో కాంగ్రెస్ ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో చేసినట్లే దిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు ముస్లింలకు 10శాతం ఇస్తామని చెప్పలేదు. బీసీలకే 42 శాతం అమలు చేస్తామంటే పూర్తి మద్దతిస్తాం. ముస్లింలకు 10 శాతం ఇస్తే.. 10 శాతం బీసీలకు అన్యాయం జరుగుతుంది. రిజర్వేషన్లను భాజపా అడ్డుకుంటోందని ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్‌ను బీసీలు నమ్మరని అన్నారు. బిసిల పేరు చెప్పి ముస్లింలకు ఇచ్చే కుట్రలను అడ్డుకుంటామని అన్నారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ఉద్దేశం లేదని రామచందర్‌రావు అన్నారు. ముస్లింలకు 10 శాతం ఇస్తే, పదిశాతం బిసిలకు అన్యాయం జరుగుతుందని ఆవేదనను వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే పాత రిజర్వేషన్లే కొనసాగించాలనేది ఉద్దేశం అని రామచందర్ రావు పేర్కొన్నారు.

## నల్లగొండలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం

నల్లగొండ: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎవరో తనకు తెలియదు అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కవిత బీసీ ధర్నా జోక్ అని ఎద్దేవా చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంతో కొట్లాడుతాం అని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఎమ్మెల్సీ కవిత ధర్నాచౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు పోరాటం చేస్తా అని కవిత తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

నల్లగొండ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. మినిస్టర్ క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. 'క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశాం. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాకపోవడంతో మొదటి ఏడాది నేను బాధపడ్డాను. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుంటే ఆనందంగా ఉంది. కాంగ్రెస్ పార్టీలో అందరూ సమానమే. నల్లగొండ జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్ట్ లను ఏడాదిలో పూర్తి చేస్తాం' అని మంత్రి చెప్పారు.

కేబినెట్‌లో జరగబోయే చర్చపై నేను ముందుగా మాట్లాడను. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ నిందితులు జైలుకు వెళ్తారు. నా ఫోన్ ట్యాప్ కాలేదు. ఎపి తలపెట్టిన బనకచర్ల కట్టనివ్వం. కాళేశ్వరం నివేదికపై కేబినెట్‌లో సమగ్రంగా చర్చిస్తాం. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని అందరికీ తెలుసు, ఇప్పటికే కొందరిపై చర్యలు తీసుకున్నాం. కవిత ఎవరో నాకు తెలియదు. కవిత బీసీ ధర్నా జోక్. బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంతో కొట్లాడుతాం. ఆర్డినెన్సును సాధిస్తాం. నారా లోకేష్‌కు రాజకీయ అవగాహన లేదు. భనకచర్లపై అవసరమైతే కేంద్రంపై కొట్లాడుతాం. బనకచర్ల నిర్మాణాన్ని అడ్డుకుంటాం' అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేడు నల్లగొండ జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. మినిస్టర్ క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశారు. ఆపై యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డికి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదుపాయాలను, భూమి పూజకు సంబంధించిన వివరాలను సీఎంకు మంత్రి వివరించారు. స్కూల్ నిర్మాణ పనులకు భూమి పూజ, క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాలకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కందూరు జైవీర్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డికి ఫోన్ చేయగా.. స్పీకర్ ఆన్ చేసి మాట్లాడారు. మీరు మరలా సీఎం కావాలని ప్రత్యేక పూజలు చేశా అని సీఎంకు మంత్రి తెలిపారు. అందుకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. ఆపై మిగతా ఎమ్మెల్యేలతో సీఎం మాట్లాడారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. నల్గొండలో 22 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రే-టె-డ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను నిర్మిస్తున్నారు. తెలంగాణ విద్యా రంగంలో యంగ్ ఇండియా ఇంటిగ్రే-టె-డ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా విప్లవాత్మక మార్పు ప్రారంభం కానుంది. పేద ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని, తెలంగాణ విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీ-పడాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు- మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన డిజిటల్ లైబ్రరీలు, స్మార్ట్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్‌లు ఇక్కడ ఉంటాయని
చెప్పారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే చారిత్రాత్మక కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని మంత్రి పేర్కొన్నారు.

## కాళేశ్వరం అప్పులపై వడ్డీ తగ్గించే అంశం

న్యూఢిల్లీ: కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేస్తే అప్పులపై వడ్డీ తగ్గించే అంశాన్ని పరిశీలిస్తామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రుణాల చెల్లింపు, రీ షెడ్యూల్ మార్పు చేస్తే ఆర్బీఐ నిబంధనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఖాతా స్టాండర్డ్ నుంచి సబ్ స్టాండర్డ్‌కు డౌన్ గ్రేడ్ అవుతుందని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది. తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు లోక్‌సభలో కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయి. ప్రాజెక్టు స్పెషల్ పర్పస్ వెహికల్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ రుణాలు ఇచ్చాయి. పీఎఫ్‌సీ, ఆర్‌ఈసీ లాంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు.. వివిధ మార్గాల్లో నిధులను సేకరిస్తాయి. వాటికయ్యే ఖర్చుల ఆధారంగా వడ్డీ రేట్లను నిర్ణయిస్తారు. ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్‌ఈసీ పొడిగించింది. ప్రాజెక్టు పూర్తయిన తర్వాతే రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపును పరిశీలిస్తాం అని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది.కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల రిస్ట్రక్చర్‌కు తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయని కేంద్రమంత్రి పంకజ్ చౌదరి గుర్తుచేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్‌ఈసీ పొడిగించిందని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపు పరిశీలిస్తామని చెప్పుకొచ్చారు.

## జార్ఖండ్ మాజీ సిఎం శిబూ సోరేన్కన్నుమూత

రాంచి: ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూసోరెన్ (81) కన్నుమూశారు. మూత్రపిండాల సమస్యతో బాధపడుతూ దిల్లీలోని గంగారాం ఆస్పత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన కుమారుడు, ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. మన ప్రియనేత దిషోమ్ గురూజీ మనల్ని విడిచివెళ్లిపోయారు. నాకు సర్వం కోల్పోయినట్టుగా ఉంది' అని ఉద్వేగపూరితంగా రాసుకొచ్చారు. ప్రస్తుతం బిహార్‌లో భాగమైన రామ్‌గఢ్ జిల్లాలో శిబూసోరెన్ జన్మించారు. ఆయన సతీమణి పేరు రూపీ సోరెన్. ఆయనకు నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు హేమంత్, బసంత్, దుర్గా సోరెన్. కుమార్తె పేరు అంజలి. 2009లో దుర్గా సోరెన్ మృతి చెందారు. బసంత్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. సంతాల్ కమ్యూనిటీ-కి చెందిన శిబు సోరెన్... వామపక్ష నేత ఏకే రాయ్, కుర్మి మహతో బినోద్ బిహారీ మహతోతో కలిసి 1972లో ఝార్ఖండ్ ముక్తి మోర్చాను ఏర్పాటు- చేశారు. తర్వాత ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన పోరాటంలో కీలక నేతగా ఎదిగారు. ఆ పోరాట ఫలితంగా 2000లో ఝార్ఖండ్ రాష్ట్రంగా ఏర్పడింది. 2005లో ఆయన తొలిసారి సీఎం అయ్యారు. ఆయన మూడు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటికీ.. ఒక్కసారి కూడా పూర్తికాలం పదవిని నిర్వహించలేక పోయారు. 2004లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ క్యాబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించినా.. అక్కడా అదే పరిస్థితి. 1974 నాటి కేసు కారణంగా రాజీనామా చేయాల్సి
వచ్చింది. తన మాజీ కార్యదర్శి
హత్య కేసులో దోషిగా తేలడంతో మరోసారి కేంద్రమంత్రి పదవిని కోల్పోయారు. ఒక హత్యకేసులో కేంద్రమంత్రి దోషిగా తేలడం అదే తొలిసారి. అయితే దిల్లీ హైకోర్టు తర్వాత ఆయన్ను నిర్దోషిగా తేల్చింది. శిబూ సోరెన్‌కు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉంది. ఆయన ఎనిమిది సార్లు లోక్‌సభ, రెండు సార్లు రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలియజేశారు. శిబూసోరెన్‌జీ అట్టడుగు స్థాయి నుంచి ప్రజాజీవితంలో ఉన్నతస్థాయికి ఎదిగారు. ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. గిరిజనులు, పేదలు, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడం కోసం కృషి చేశారు. ఆయన మరణం బాధాకరం. ఇప్పుడు ఆయన కుటు-ంబం, అభిమానుల గురించే నా ఆలోచనంతా. ఇప్పటికే హేమంత్ సోరెన్‌జీతో మాట్లాడాను. ఓం శాంతి అని మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు.. శిబూ సోరెన్ ఈరోజు ఉదయం 8:56 గంటలకు మరణించినట్లు- ప్రకటించారు. మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్న సోరెన్‌కు నెలన్నర క్రితం స్ట్రోక్ వచ్చింది. ఆయన దాదాపు నెల రోజులుగా లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌లో ఉన్నారు. వైద్యుల బృందం ఐసీయూలో నిరంతరం ఆయన్ని పర్యవేక్షించింది. కానీ చివరికి ఆయన్ని కాపాడలేకపోయారు.

## కాంగ్రెస్ దుష్ప్రచార్ని ఎండగట్టాలి



గజ్వేల్: కొంత మంది బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయవచ్చు.. భయపడ వద్దని వారికి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదన్నవాడు అజ్ఞాని అని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాళేశ్వరంపై కేబినెట్‌లో ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దామని పార్టీ నేతలతో మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న కేబినెట్ సమావేశంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నివేదికను పవర్ పాయింట్ ద్వారా ప్రజెంటేషన్ చేశారు. అదే సమయంలో ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ ఊహించినదేనని స్పష్టం చేశారు. దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలను నిర్మించారు. అయితే 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటైంది. అనంతరం ఈ ప్రాజెక్ట్‌లో చోటు- చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

దాదాపు 15 నెలలపాటు ఈ కమిషన్ విచారణ జరిపింది. చివరకు జులై 31వ తేదీన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. తన నివేదికను నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసింది. ఆగస్టు 1వ తేదీన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఈ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ నివేదికపై ముగ్గురు అధికారులతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. ఈ కమిటీ- ఆదివారం సమావేశమై.. చర్చింది. ఈ కమిటీ- అందించిన నివేదికపై తెలంగాణ సచివాలయంలో సోమవారం జరిగిన కేబినెట్ భేటీ-లో ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అదీకాక లక్షల కోట్ల రూపాయిలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసింది. ఇంకా చెప్పాలంటే.. ఈ ప్రాజెక్ట్‌కు కర్మ, కర్త, క్రియ అంతా కేసీఆర్ అని చెప్పకనే చెప్పింది. ఇదిఆవుంటే కేసీఆర్ యాగం చేయనున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

## లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్



ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తామని చెప్పారు. హైదరాబాద్‌ను భవిష్యత్ గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా మారుస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.
తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ఈరోజు చరిత్రక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. 2000లకు పైగా లైఫ్ సెన్సెస్ కంపెనీలు హైదరాబాద్ లో ఉన్నాయని చెప్పారు. 200కి పైగా ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నగరం నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ ఆఫ్ ఇండియాగా మారుతోందన్నారు. 2047 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఎలీ లిల్లీ సంస్థ లీడర్ షిప్ ను, ఉద్యోగులను హైదరాబాద్ నగరానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాను. ఈ రోజు ప్రారంభమైన ఎలీ లిల్లీ నూతన కేంద్రం... ఆ సంస్థ గ్లోబల్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుంది. ఈ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సెంటర్, ప్రపంచవ్యాప్తంగా రోగులకు పరిష్కారాల కోసం పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎలీ లిల్లీ సంస్థను హైదరాబాద్ నగరంలో ఏర్పాటు- చేయడమంటే ఈ నగరం ఘనతను మీరు ప్రపంచానికి చాటి చెప్పినట్లే. హైదరాబాద్ నగరంలో టాలెంట్ ఉంది, లీడర్‌షిప్ ఉంది, విజన్ ఉంది, మంచి పాలసీ ఉంది, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అందుకే ఎలీ లిల్లీ లాంటి గ్లోబల్ లీడర్‌కు ఇది అనుకూలమైన కేంద్రంగా మారింది. భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్ ఇప్పటికే గుర్తింపు పొందిందని అన్నారు. భారత్‌లో ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో సుమారు 40 శాతం తెలంగాణలోనే
జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ప్రతి 3 టీ-కాలలో ఒకటి హైదరాబాద్‌లో అభివృద్ధి చేయడం లేదా తయారవుతుండటం మాకు గర్వకారణం. హైదరాబాద్‌లోని
జీనోమ్ వ్యాలీ, భారత దేశంలోని అతిపెద్ద లైఫ్ సైన్సెస్ పరిశోధన-
అభివృద్ధి సముదాయంగా నిలిచింది. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఫార్మాస్యూటికల్, బయో-టె-క్నాలజీ సంస్థల కోసం హైదరాబాద్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రపంచ గమ్యస్థానంగా మారింది. ఈరోజు, ఎలీ లిల్లీ సంస్థ రాకతో, లైఫ్ సైన్సెస్ రంగంలో మేము మరో మెట్టు-కు చేరుకున్నాం. మధుమేహం, ఆంకాలజీ, ఇమ్యునాలజీ, న్యూరోసైన్స్ రంగాలలో ఎలీ లిల్లీ సంస్థ కృషి ఒక గేమ్‌ఛేంజర్ గా నిలిచిపోతుందని అన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం

నివాళి అర్పించారు. కార్యక్రమానికి పెద్దఎత్తున కార్యకర్తలు, తెలంగాణ జాగృతి శ్రేణులు తరలివచ్చి ఆమెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ రాజ్యాధికారంలో వాటా కావాలి, ఆర్థిక అవకాశాలు రావాలి. సమాజంలో సగ భాగం బీసీలు ఉన్నారు. వాళ్లకు రాజకీయంగా సమ ప్రాధాన్యం దక్కాలనే ఉక్కు సంకల్పంతో ఈ దీక్ష చేపట్టాం. కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పినట్లు బీసీలకు న్యాయం చేయాలని గత కొన్ని నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం వెంట పడుతున్నాం. అందరి ఆకాంక్ష ఒకటే.. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం భాజపా మీద నెపం పెట్టి తప్పించు కోవాలని చూస్తోంది. బీసీ బిల్లుపై భాజపా లేవనెత్తిన అనుమానాలను సీఎం నివృత్తి చేయాలి. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వాలి. ముస్లింలను మినహాయించి బీసీలకే 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పాలి. అప్పుడు భాజపా ఎందుకు ఒప్పుకోదో మేమూ చూస్తాం. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్‌కు ప్రత్యేకంగా పార్లమెంటులో బిల్లు పెట్టాలి. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇందుకు కృషి చేయాలని కవిత అన్నారు.




## చట్టాలు కాలరాచి..నీతివాక్యాలు మాట్లాడడమా ?

బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ మారడంపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పెద్దగా సంచలనం కలిగించ లేదు. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీం ధర్మాసనం తీర్పు ఇచ్చినా పెద్దగా చర్చ సాగలేదు. ఎమ్మెల్యేలపై అనర్హతవేటు పడుతుందని బిఆర్ఎస్ ఆశపడింది. కానీ అలా జరగలేదు. అయితే ఈ విషయంలో ఎవరికి వారు తీర్పుపై తమకు అనుకూలంగా భాష్యాలు చెప్పుకున్నారు. నిజానికి చట్టాలను ఉల్లంఘిస్తున్న వారు చట్టాలను అమలు చేయాలని కోరడమే పెద్ద తప్పు. ఎన్నో చట్టాలను చట్టుబండలు చేసిన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యేల విషయంలో మాత్రమే వారిని అనర్హులను చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చింది. ఎందుకంటే వారు అధికారంలో ఉండగా గంపగుత్తగా టిడిపి, సిపిఐ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్న విషయం ప్రజలు మరచిపోలేదు. వారిని ఎలా చేర్చుకున్నా తప్పే. ఎందుకంటే రాజకీయంగా నిజాయితీగా లేరని ఈ విషయం స్పష్టం చేసింది. దీనికి వక్రభాష్యాలు చెప్పడం బిఆర్ఎస్ నేతలు మానుకోవాలి. గొర్రెల స్కామ్‌లో వేయికోట్లు, కాళేశ్వరంలో లక్షకోట్లు, రైతుబంధులో వేలకోట్లు, ఈ ఫార్ములా రేసులో కొన్నికోట్లు ఇలా దోచుకుని చట్టాలను చట్టుబండలు చేసి, ప్రజాధనాన్ని దోచుకున్న వారికి ఫలాన చట్టం అమలు చేయాలని కోరడం లేదా డిమాండ్ చేయడం సరికాదు. అలాంటి అర్హత వారికి ఎప్పటికీ లేదు. అందుకే సుప్రీం తీర్పు వచ్చినా ప్రజల్లో ఎక్కడా పెద్దగా స్పందన కానరావడం లేదు. ఇక సుప్రీం తీర్పు అమలు చేయాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం గురించి ఓ విషయం చెప్పుకోవాలి. హైదరాబాద్‌లో ఉమ్మడి ఎపిలో వైఎస్ సిఎంగా ఉన్న సమయంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చారు. దీనిపై కోర్టులో నలిగి చివరకు సుప్రీం కోర్టు జర్నలిస్టులకు స్థలం అప్పగించాలని ఆదేశించింది. సుప్రీం చీఫ్ జస్టిస్ ఇచ్చిన ఆదేశాన్ని కూడా ఆనాటి కెసిఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఆనాడు సుప్రీం తీర్పును పట్టించుకోని, అమలు చేయని పాలకులు బిఆర్ఎస్ నేతలు. తీర్పులను పట్టించుకోని వీరు పాలనకు అనర్హులు. చట్టాలను ఉల్లంఘించడం, వాటిని అమలు చేయకపోవడం, పూర్తిగా అవినీతిలో కూరుకు పోవడం,కుటంబ సభ్యులకే పదవులు కట్టబెట్టుకోవడం వంటి అనేక అరచకాలకు పాల్పడ్డవారు పాలకలుగా అనర్హులు. అలాంటి వారు సుప్రీం తీర్పు అమలుచేయాలని కోరడంలో అర్హత లేదు. ఇకపోతే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రంగా ఉందని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. ఈ పరిస్థితుల్లో ఉప ఎన్నికలు వస్తే గెలుపు తమదే అన్న ధీమాతో బిఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించి ఉంటుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సహజంగానే ఉప ఎన్నికలు వస్తే ఇబ్బంది ఉంటుంది. అందుకే ఉప ఎన్నికలు వస్తాయని ప్రచారం చేసుకుంటున్నారు. నిజానికి పార్టీ ఫిరాయిస్తే అనర్హత వేటు పడుతుందన్న భయం లేకపోతే ఎమ్మెల్యేలు గెలిచిన పార్టీలో కాకుండా అధికారంలో ఉన్న పార్టీలో ఉంటారు.బిఆర్ఎస్ నుంచి ఏడాది క్రితమే మరో పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో జట్టు కట్టేవారు. ఇప్పటకే ఓ 20 మంది గోడదూకేవారు .ఈ నేపథ్యంలో ఎన్నికైన సభ్యులు చేజారి పోకుండా కాపాడు కోవడంతో పాటు, పార్టీకి ఉజ్వల భవిష్యత్తు ఉందని పార్టీ శ్రేణుల్లో నమ్మకం కల్పించేం దుకు బీఆర్ఎస్ నానా తంటాలు పడుతోంది. అందుకే
ఉప ఎన్నికలు రావాలని
కోరుకుంటోంది. ఈ కారణంగానే మూడు నెలల తర్వాత ఉప ఎన్నికలు రావడం ఖాయమని ఆ పార్టీ ప్రచారం చేసుకుంటోంది. నిజానికి ఒకప్పుడు చట్ట సభల స్పీకర్లు పార్టీలకు అతీతంగా, న్యాయబద్ధంగా నడుచుకొనేవారు. వారి నిర్ణయాలు పార్టీలకు అతీతంగా చట్టబద్దంగా ఉండేవి. కాలక్రమంలో స్పీకర్లు చట్టసభల్లో తాము ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీల ప్రయోజనాలకు అనుగుణంగా స్పీకర్లు నిర్ణయాలు తీసుకోవడం మొదలుపెట్టారు. గత బిఆర్ఎప్ ప్రభుత్వ
హయాంలో నాటి స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఇలాగే వ్యవహరించారు. పార్టీ ఆదేశాల మేరకు నడుచుకున్నారు. ఆనాడు లేని నిబంధనల గురించి ఇవాల బిఆర్ఎస్ వాదిస్తోంది. నిజానికి సభలో
అసలు చర్చకే ప్రాధాన్యం లేకుండా పోయింది. కేవలం ఇప్పుడే మళ్లీ అసెంబ్లీలో చర్చలు సాగుతున్నాయి.

ఉత్తేజిత దినపత్రిక



# ఉపాధి హామీలో..

**జియో ట్యాగింగ్..అవినీతికి చెక్..!**

**ఉపాధి హామీ పథకంలో నిధుల దుర్వినియోగం.**

**కూలీల హాజరు పకడ్బందీ అమలుకు నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం.**





**ఉత్తేజిత ప్రతినిధి.నందికొట్కూరు: ఆగస్టు 4**

గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ కూలీల వలసలు అరికట్టేందుకు, ఉన్న ఊరిలోనే పనులు కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తోంది. చెరువులు, కుంటలు, బావులు, కాలువల్లో పూడికతీత , రహదారుల నిర్మాణం, వర్షపు నీరు ఒడిసిపట్టేందుకు ఇంకుడు గుంతల ఏర్పాటు, మొక్కలు నాటి చుట్టూ రక్షణ కంచెలు వంటి తదితర వాటితో ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తోంది.ఇప్పటికే ఉపాధి శ్రామికుల హాజరు పకడ్బందీగా అమలుకు నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం (ఎన్ఎంఎంఎస్) విధానాన్ని తీసుకొచ్చింది. ఉదయం పనులకు వచ్చిన వారి ఫొటో తీయడం పూర్తి అయిన తర్వాత మరోసారి మొబైల్ ఫోన్ తో ఫొటో తీసి సదరు పోర్టల్లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. సాంకేతికతను అందుబాటులోకి తెచ్చినా కొందరు అందులోని కొన్ని లొసుగులతో అక్రమార్జనకు పాల్పడుతున్నారు. చేసిన పనులే మళ్లీ చేయడం వంటివి చేస్తున్నారు. అలాంటి వాటిని పూర్తిగా అరికట్టేందుకు పారదర్శకత పెంపునకు పెద్ద పీట వేస్తూ కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకుంది.

పకడ్బందీగా : పనుల ఎంపిక సమయంలో గ్రామసభలు నిర్వహించి గుర్తిస్తారు. వాటి ఆమోదం, ప్రాధాన్యతతో ఎంపీడీవోలకు అక్కడి నుంచి గ్రామీణాభివృద్ధిశాఖ అధికారికి నివేదికలు చేరుతాయి. సదరు దస్త్రాలను జిల్లా కలెక్టర్ తుది పరిశీలన చేపట్టి ఆమోదం ఇవ్వనున్నారు. ఇన్ని స్థాయిల్లో పరిశీలనలు చేస్తున్నా చేసిన పనినే మళ్లీ చేసి నట్లు రికార్డులు సృష్టించడం, మరోసారి గుర్తించడం వంటివి చేస్తూ నిధుల దుర్వినియోగానికి కొందరు పాల్పడుతున్నారు. వీటికి పూర్తి స్థాయిలో అడ్డుకట్ట వేసేందుకు జియో సెన్సింగ్ విధానాన్ని రూపొందించారు.

ఒక ప్రదేశంలో పని గుర్తించే ముందుగా జియో ట్యాగింగ్ చేయనున్నారు. పని ప్రదేశం ఎంత విస్తీర్ణం, అయ్యే వ్యయం, తదితర వాటి అంచనాను టెక్నికల్ అసిస్టెంట్లు రూపొందించనున్నారు. సదరు అధికారుల ఆమోదంతో తుదిగా కలెక్టర్?కు చేరుకుంటుంది. ఒక పని చేస్తే మళ్లీ అదే దానిని చేసే వీలు లేకుండా దీన్ని రూపొందించారు. జవాబుదారీతనాన్ని మెరుగుపర్చేందుకు, హాజరు పర్యవేక్షణ, కూలీలు, పనులు, తదితర వాటిని ప్రతిఒక్కరూ తెలుసుకునేలా 'జన్ మన్ రేగా' తీసుకొచ్చారు. 'ఉపాధి'కి సంబంధించిన పూర్తి సమాచారం

సాధారణ వ్యక్తులు తెలుసుకునే వెసులుబాటు కల్పించారు. పారదర్శకత పెంపునకు, కూలీలు పూర్తి స్థాయిలో ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంగా ప్రభుత్వం ఈ రెండింటిని అమల్లోకి తీసుకొచ్చింది.

**ఉపాధి హామీ జాబ్ కార్డులు..**

నందికొట్కూరు నియోజకవర్గం పరిధిలో జాబ్ కార్డుల వివరాలు ఇలా ఉన్నాయి. మండలం.. గ్రామపంచాయతీ.. జాబ్ కార్డులు.జూపాడు బంగ్లా.. 12 పంచాయతీ. 6414.కొత్తపల్లి... 12పంచాయతీ. 6860. మిడుతూరు.. 20పంచాయతీలు. 6102.నందికొట్కూరు. 12 పంచాయతీ. 6197.పగిడ్యాల. 8 పంచాయతీ. 5842. పాముల పాడు. 14పంచాయతీ. 9169.

**గ్రామ స్థాయిలో విజిలెన్స్? కమిటీలు :**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు గ్రామ పంచాయతీ స్థాయిలో నిఘా పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం రాష్ట్రస్థాయిలోనే విజిలెన్స్? కమిటీలు ఉన్నాయి. తొలిసారి గ్రామస్థాయిలో కమిటీల ఏర్పాటుకు ప్రభుత్వం కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. సామాజిక తనిఖీ రిపోర్టులపై ఎప్పటికప్పుడు సమీక్షలు జరిపి, అవకతవకలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.

**ఉపాధి సిబ్బందికి శిక్షణా తరగతులు..**

పగిడ్యాల, జూపాడు బంగ్లా, నందికొట్కూరు మండలంలోని ఉపాధి హామీ సిబ్బందికి సోమవారం ఒక రోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. సాంకేతిక సహాయకులకు, క్షేత్ర సహాయకులకు మొబైల్ జియో ట్యాకింగ్ గురించి శిక్షణ ఇచ్చారు. నందికొట్కూరు కోర్స్ డైరెక్టర్ ఇస్మాయిల్, ఈసి లు గౌస్, రామేశ్వర రెడ్డి, అశోక్, లు ఉపాధి సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.



## ప్రజా సంఘాలు ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు ఏపీ ట్రాన్స్కో డి ఈ కార్యాలయం ముందు మహా ధర్నాను జయప్రదం చేయాలని

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు ఆగస్టు 4 సోమవారంస్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని అదే విధంగా ప్రజలపై విద్యుత్ ఛార్జీలు అధిక దోపిడిని ఆపాలని పిలుపునివ్వడం జరిగింది కార్మికులు కర్షకులు రైతులు రైతు కూలీలు కుల సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని డి ఈ కార్యాలయం ముందు ధర్నాలు జయప్రదం చేయాలని కోరుచున్నాము 5.8.2025 మంగళవారము 10 గంటలకు విద్యుత్ కార్యాలయాన్ని చేరాలని కోరుచున్నాము

## తిరుపతిలో మీడియా ప్రతినిధులకు క్యూఆర్ కోడ్ తో ప్రెస్ స్టిక్కర్లు అందజేత...

**తిరుపతి ఉత్తేజిత ప్రతినిధి.**




జిల్లా వ్యాప్తంగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల అభ్యర్థన మేరకు, తిరుపతి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు IPS గారి ఆదేశాలపై, క్యూఆర్ కోడ్ కలిగిన ప్రత్యేక ప్రెస్ స్టిక్కర్లు మీడియా ప్రతినిధులకు అందజేయడం జరిగింది. ఈ స్టిక్కర్లను స్కాన్ చేస్తే, పాత్రికేయుల పేరు, వారు పనిచేస్తున్న మీడియా సంస్థ పేరు, డిజిగ్నేషన్, కలెక్టర్ ఇచ్చిన గుర్తింపు (అక్రిడేషన్) నంబర్ వంటి వివరాలు కనిపిస్తాయని అధికారులు తెలిపారు. ఈ ఏర్పాటుతో నకిలీగా ప్రెస్ అంటూ తిరుగుతున్నవారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని అన్నారు. ప్రెస్ స్టిక్కర్లు పోలీసుల అనుమతి లేకుండా ఎవరైనా తయారు చేస్తే, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ, నిజమైన విలేకరుల హక్కులను కాపాడేలా జిల్లా ఎస్పీ చేసిన ఈ చర్య అభినందనీయమన్నారు..




## అన్నదాన కార్యక్రమం ఏర్పాటు

**కర్నూలు పట్టణం ఉత్తేజిత ప్రతినిధి.**



క్యాంపు నందు గల మన వృద్ధుల అనాధ శరణాలయం లో ఈరోజు పాణ్యం ఎమ్మెల్యే, మహిళ, శిశు సంక్షేమ వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ ఛైర్ పర్సన్, పాణ్యం శాసనసభ్యులు శ్రీమతి గౌరు చరితమ్మ గారి జన్మదినం సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాణ్యం నియోజకవర్గం యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి గారు ఈ కార్యక్రమం లో వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి,ఓర్వకల్లు మండల ఎస్సీ సెల్ నాయకులు యేసోబు మరియు పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎం.ఎల్. ఏ.పుట్టినరోజు శుభాకాంక్షలు తెల్పిన మంత్రి.




పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారి పుట్టిన రోజు సందర్భంగా మాధవి నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి టీజీ భరత్ గారు మరియు నందికొట్కూరు నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ గిత్త జయ సూర్య గారు ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా గౌరు చరిత రెడ్డి గారి జన్మదిన వేడుకలు







**పాణ్యం నియోజకవర్గం:-**

పాణ్యం ఎమ్మెల్యే మహిళా,శిశు సంక్షేమ వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ చైర్ పర్సన్ శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారి గారి జన్మదిన వేడుకలు అభిమానులు మరియు కార్యకర్తల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది..రాష్ట భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ టీజీ భరత్ గారు మరియు నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ గిత్త జయ సూర్య గారు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి గారినీ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే గారికి నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున తరలి వచ్చి కేక్ లు కట్ చేసి, బుక్కులు,పెన్నులు ఇచ్చి మరియు భారీ గజ మాలలతో ఘనంగా గౌరు దంపతులను మరియు యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి గారిని సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు ఈ జన్మదిన సందర్భంగా గౌరు చరిత రెడ్డి గారు మాట్లాడుతూ నిడరాంబరంగా పలు చోట్ల నా పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమలు మరియు అన్నదానం కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంకరమైన విషయం అని తెలియజేసారు..నాకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరు పేరు నా కృత్ఞతలు తెలిపారుఅలాగే పలువురు అభిమానులు గౌరు చరిత రెడ్డి గారి చిత్ర పటాలను బహుమతి గా ఇచ్చి వారి అభిమానాన్ని తెలియపరిచారు...ఈ జన్మదిన వేడుకల్లో పోలీసు అధికారులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు,మున్సిపల్ అధికారులు, సచివాలయ ఉద్యోగులు నాయకులు కార్యకర్తలు పాణ్యం నియోజకవర్గం ఉమ్మడి కూటమి పార్టీ నాయకులు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..



# ఎమ్మిగనూరు నుండి జాలవాడి, కబలదిన్నె మీదుగా మాలపల్లి రోడ్డు సమస్యపై బీఎస్పీ పార్టీ ధర్నా

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు ఆగస్టు 5 సోమవారం నియోజకవర్గ పరిధిలోనే ఎమ్మిగనూరు నుండి జాలవాడి, కంబల్దిన్నె, మాలపల్లి గ్రామాల మీదుగా ఉరుకుంద పుణ్యక్షేత్రానికి చేరుకోవడానికి చాలా సులభమైన మార్గం అలాంటి రోడ్డు 16 సంవత్సరాలుగా ఈ ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం వల్ల గుంతలు గుంతలుగా మారడం జరిగింది.ఈ రోడ్డు వల్ల భక్తులు ప్రయాణించడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా ఈ రోడ్డు మీదుగా ఉన్నటువంటి గ్రామలలోని సామాన్య ప్రజల ప్రయాణానికి చాలా ఇబ్బందికరంగా మారినది. ఎందుకంటే విద్య , వైద్యం , ఉపాది కోసమై ఎమ్మిగనూరు పట్టణానికి చేరుకోవడానికి ఈ మార్గం ఎంతో ఉపయోగకరం అలాంటి రోడ్డు గుంతలు గుంతలుగా మారడం వల్ల సామాన్య ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు దుస్థితి వల్ల డెలివరీ కోసమై గర్భిణీ స్త్రీలను మెరుగైన వైద్యం కోసం ఎమ్మిగనూరు పట్టణానికి తీసుకెళుతూన్నటువంటి సమయంలో రోడ్డు మార్గంలోనే డెలివరీ అయ్యేవిధంగా ఈ రోడ్డు దుస్థితి ఉందని బీఎస్పి పార్టీ నాయకులు మాట్లాడారు.దీనిపైన గతంలో ఉన్న వైసిపి పార్టీ నిర్లక్ష్యం వల్ల ఈ రోడ్డు ఇంకా ప్రయాణికులు ప్రయాణించడానికి అనుకూలం లేకుండా పోయింది. ఇప్పుడైనా కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న బిజయ నాగేశ్వర్ రెడ్డి వైసిపి ఎమ్మెల్యే బిబాల్ నాగిరెడ్డి బాధ్యత వహించి నిర్లక్ష్యం వహించకుండా వెనువెంటనే చర్యలు తీసుకొని రోడ్డును వేయాలని బిబహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్న నిర్వహించి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి బిమంచాల లక్ష్మీనారాయణ పాల్గొని ఈ ప్రభుత్వాలు హైవే రోడ్లమీద శ్రద్ధ చూపినంతా సామాన్య ప్రజలకు ఉపయోగపడే ఆర్%ఁ%బి రోడ్లపై శ్రద్ధ చూపడం లేదు అనీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అదేవిధంగా కర్నూలు జిల్లా అధ్యక్షులు బిగురిపి సమేలు వైసీపీ ప్రభుత్వం ఇప్పుడు ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం రోడ్డు సమస్యల పైన నిర్లక్ష్యం వహిస్తే ఎంతవరకైనా మేము సహించేది లేదని వీలైతే ఈ రోడ్డు సమస్యపై కలెక్టర్ ఆఫీస్ ముట్టడికైనా మేము వెనకాడమని మాట్లాడారు. అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షుడు అయినా బిబోయ రవికుమార్ కూటమి ప్రభుత్వంలో పంచాయతీరాజ్ రోడ్ల కోసం కేటాయించినటువంటి డబ్బులు ఏమయ్యాయి. ఇప్పటివరకు ఏ రోడ్డు ఎక్కడ వేయించారు అని కూటమి ప్రభుత్వంలో ఉన్నటువంటి పంచాయతీ రాజా శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ సామాన్య ప్రజలకు తెలియపరచవలసిన బాధ్యత ఉంది అని ప్రశ్నించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తలు బోయ ఉరుకుంద, కటిక భాష, వడ్డే నరసన్న, వడ్డే ఈరేష్, స్వామి దాస్, నరసప్ప, ఏసన్న,ఉలిగప్ప, చిన్న యేసు, పెద్ద నరసయ్య మరి ముఖ్యంగా మహిళలు రత్నమ్మ, భీమక్క, బజారమ్మ, మేఘాలత పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలిపినారు ఇంకా తదితరులు పాల్గొని విజయవంతం చేశారు

# పులకించిన.. మసీదుపురం

**ఎమ్మిగనూరు : ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు మండలం మసీదుపురం గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి (నరసప్ప స్వామి ) ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా స్వామి వారికి రెండవ సోమవారం విశేష పూజలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుండే కాక తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో మసీదుపురం గ్రామం పులకించిపోయింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారులు నరసన్న, ఈరన్న, నారాయణ, సుధాకర్, లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకం, ఆకుపూజ, అలంకరణ, మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులు భక్తి శ్రద్దలతో నైవేద్యం వండి స్వామి వారికి సమర్పించారు. తలనీలాలు, కానుకలు సమర్పించి భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆలయ అధికారులు, ప్రధాన పూజారి ఈరన్న ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించారు.

# పత్తికొండ మండలంలో చక్రాల గ్రామంలో అన్నదాత సుఖీభవ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**





పత్తికొండ ఆగస్టు 4 సోమవారం పత్తికొండ నియోజకవర్గం పరిధిలోని పత్తికొండ మద్దికేర తుగ్గలి క్రిష్ణగిరి వెల్దుర్తి ఐదు మండలాలలో 54774 మంది రైతు కుటుంబాలకు 37.83 కోట్ల రూపాయలు ఈరోజు ప్రభుత్వం నిధుల ను రైతుల ఖాతాలోకి జమ చేయబడును అలాగే పత్తికొండ మండలంలో 10081 మంది రైతు కుటుంబాలకు 6.91 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలోకి జమ జమవుతున్నాయి అదేవిధంగా చక్రాల గ్రామంలో 632 రైతులకు గాను 42.24 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగినది పత్తికొండ గౌరవ శాసనసభ్యులు మాట్లాడుతూ ఇది రైతు ప్రభుత్వం రైతులకి చెప్పిన దాని ప్రకారంగా సూపర్ సిక్స్ అమలులో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం ను అమలు చేయబడింది రైతులు పెట్టుబడి సాయం కింద తమ పంట పొలాలలో ఎరువులు పురుగుమందులు మరియు ఇతర వ్యవసాయ అవసరాల కోసం ఈ యొక్క జమైనటువంటి డబ్బులు రైతులకు ఉపయోగపడుతుందని అన్నారు అలాగే మండలంలో మొదటగా పత్తికొండ చెరువుకి నీళ్లు నింపుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు చెరువులకు నీళ్లు కచ్చితంగా విడుదల చేసి రైతులకి పంట పొలాలకు అవసరానికి వాడుకునే విధంగా తీసుకువస్తామని తెలిపారుఅలాగే పత్తికొండ మండలంలో కిసాన్ డ్రోన్ పథకం కింద శ్రీ గరుడ కిసాన్ డ్రోన్ గ్రూపు మరియు స్వయంకృషి రైతు మిత్ర గ్రూపు సభ్యులకి డ్రోన్ల పంపిణీ కార్యక్రమం లో భాగంగా ఈరోజు గౌరవ ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు అలాగే క్షేత్రస్థాయిలో డ్రోన్ ద్వారా పురుగుమందులను పిచికారీ చేయడం జరిగింది దీనిని ఉద్దేశించి రైతులకి చాలా ఉపయోగం పురుగుమందులు పిచికారి చేసేటప్పుడు రైతులు చాలా అనారోగ్యాలకి గురి అవుతున్నారు దీనివలన పొలం గట్టుపై ఉండి డ్రోన్ ద్వారా పురుగుమందులను పిచికారి చేయడానికి చాలా మంచిగా ఉపయోగపడుతుంది అని తెలియజేశారు అలాగే ప్రభుత్వము 80 సబ్సిడీ కింద డ్రోన్లను పంపిణీ చేయడం వలన రైతులకి చాలా మంచి అవకాశం ఉన్నందున అందరు దీనిని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు ఈ కార్యక్రమానికి RDO పత్తికొండ భరత్ నాయక్ ఈ వ్యవసాయ సహాయ సంచాలకులు A మోహన విజయకుమార్ అలాగే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సాంబశివ రెడ్డి గారు బిజెపి అసెంబ్లీ కాన్స్టెన్సీ కో కన్వీనర్ గోవర్ధన్ నాయుడు చక్రాల గ్రామ ఎంపీటీసీ రాజుPACS చైర్మన్ రంగన్న మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విజయ లలిత RI స్వామి VRO,AEO లు రియాజ్ భాష శ్రీనాథులు రైతు సేవ కేంద్రం సిబ్బంది ఎస్ జాకీర్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు చక్రాల గ్రామ రైతులు పాల్గొన్నారు A వెంకటరాముడు మండల వ్యవసాధికారి పత్తికొండ.

# కర్నూల్ టు బళ్లారి నాలుగు వరుసల రోడ్డు వేయాలి. సిపిఎం

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రాజు అధ్యక్షతన

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**







కర్నూల్ ఆగస్టు 4 సోమవారం నుండి బళ్లారి వరకు నాలుగు వరుసల రహదారివేయాలని సిపిఎం పార్టీ శ్రేణులు పాత బస్టాండ్ నందు రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు గఫూర్ మియ మాట్లాడుతూ నిన్ననే కేంద్రమంత్రి నితిన్ గట్కరి గారు ఆంధ్రప్రదేశ్లో రహదారులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు చాలా రహదారులు అందులో చేర్చారు కానీ కర్నూల్ నుండి బళ్లారికి వెళ్లే రహదారి ట్రాఫిక్ చాలా పెరిగింది ఇక్కడినుండి బళ్లారి హొస్పేట్ గోవా. రాయచూరు లాంటి ప్రాంతాలకు నిత్యం వాహనాలు తిరుగుతూ ఉంటాయి . అలాగే కర్ణాటకలో జిందాల్ ఫ్యాక్టరీ వచ్చినప్పుడు నుండి భారీ వాహనాలు తిరగడం చాలా ఎక్కువైనాయి ట్రాఫిక్ రద్దీ చాలా పెరిగిపోయినది ఎక్కడ చేసినా రోడ్డు ప్రమాదాలు చాలా భయంకరంగా జరుగుతున్నాయి సిపిఎం పార్టీగా చాలా కాలం నుండి నాలుగు వరుసల రహదారి వేయాలని ఆందోళన చేస్తున్నాం ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఆలోచించి కర్నూలునుండి బళ్లారికి నాలుగు వరుసల రహదారివేసి కోడుమూరు లో బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలని వారు అన్నారు పెరుగుతున్న ట్రాఫిక్ ని దృష్టిలో ఉంచుకొని రహదారిని పెద్దగా చేస్తే ప్రయాణికులు సురక్షితంగా వాళ్ళ గమ్యస్థానాలు చేరుతారు ప్రస్తుతం కేంద్రం రహదారుల కొరకు పెద్ద ఎత్తున నిధులు కూడా కేటాయించింది అందులో కర్నూల్ రోడ్డు ను దృష్టిలో ఉంచుకొని రోడ్డు వేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వీరన్న బుడ్డప్ప కరీం బాషా నాగరాజు జిపి వీరన్న శ్రీరాములు అర్జున్ తాయప్ప మునుస్వామి తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మిగనూరు నుండి జాలవాడి, కబలదిన్నె మీదుగా మాలపల్లి రోడ్డు సమస్యపై బీఎస్పీ పార్టీ ధర్నా

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు ఆగస్టు 5 సోమవారం నియోజకవర్గ పరిధిలోనే ఎమ్మిగనూరు నుండి జాలవాడి, కంబల్దిన్నె, మాలపల్లి గ్రామాల మీదుగా ఉరుకుంద పుణ్యక్షేత్రానికి చేరుకోవడానికి చాలా సులభమైన మార్గం అలాంటి రోడ్డు 16 సంవత్సరాలుగా ఈ ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం వల్ల గుంతలు గుంతలుగా మారడం జరిగింది.ఈ రోడ్డు వల్ల భక్తులు ప్రయాణించడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా ఈ రోడ్డు మీదుగా ఉన్నటువంటి గ్రామలలోని సామాన్య ప్రజల ప్రయాణానికి చాలా ఇబ్బందికరంగా మారినది. ఎందుకంటే విద్య , వైద్యం , ఉపాది కోసమై ఎమ్మిగనూరు పట్టణానికి చేరుకోవడానికి ఈ మార్గం ఎంతో ఉపయోగకరం అలాంటి రోడ్డు గుంతలు గుంతలుగా మారడం వల్ల సామాన్య ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు దుస్థితి వల్ల డెలివరీ కోసమై గర్భిణీ స్త్రీలను మెరుగైన వైద్యం కోసం ఎమ్మిగనూరు పట్టణానికి తీసుకెళుతూన్నటువంటి సమయంలో రోడ్డు మార్గంలోనే డెలివరీ అయ్యేవిధంగా ఈ రోడ్డు దుస్థితి ఉందని బీఎస్పి పార్టీ నాయకులు మాట్లాడారు.దీనిపైన గతంలో ఉన్న వైసిపి పార్టీ నిర్లక్ష్యం వల్ల ఈ రోడ్డు ఇంకా ప్రయాణికులు ప్రయాణించడానికి అనుకూలం లేకుండా పోయింది. ఇప్పుడైనా కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న బిజయ నాగేశ్వర్ రెడ్డి వైసిపి ఎమ్మెల్యే బిబాల్ నాగిరెడ్డి బాధ్యత వహించి నిర్లక్ష్యం వహించకుండా వెనువెంటనే చర్యలు తీసుకొని రోడ్డును వేయాలని బిబహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్న నిర్వహించి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి బిమంచాల లక్ష్మీనారాయణ పాల్గొని ఈ ప్రభుత్వాలు హైవే రోడ్లమీద శ్రద్ధ చూపినంతా సామాన్య ప్రజలకు ఉపయోగపడే ఆర్%ఁ%బి రోడ్లపై శ్రద్ధ చూపడం లేదు అనీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అదేవిధంగా కర్నూలు జిల్లా అధ్యక్షులు బిగురిపి సమేలు వైసీపీ ప్రభుత్వం ఇప్పుడు ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం రోడ్డు సమస్యల పైన నిర్లక్ష్యం వహిస్తే ఎంతవరకైనా మేము సహించేది లేదని వీలైతే ఈ రోడ్డు సమస్యపై కలెక్టర్ ఆఫీస్ ముట్టడికైనా మేము వెనకాడమని మాట్లాడారు. అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షుడు అయినా బిబోయ రవి కుమార్ కూటమి ప్రభుత్వంలో పంచాయతీరాజ్ రోడ్ల కోసం కేటాయిం చినటు వంటి డబ్బులు ఏమయ్యాయి. ఇప్పటి వరకు ఏ రోడ్డు ఎక్కడ వేయించారు అని కూటమి ప్రభుత్వంలో ఉన్నటువంటి పంచాయతీ రాజా శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ సామాన్య ప్రజలకు తెలియపర చవలసిన బాధ్యత ఉంది అని ప్రశ్నించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తలు బోయ ఉరుకుంద, కటిక భాష, వడ్డే నరసన్న, వడ్డే ఈరేష్, స్వామి దాస్, నరసప్ప, ఏసన్న,ఉలిగప్ప, చిన్న యేసు, పెద్ద నరసయ్య మరి ముఖ్యంగా మహిళలు రత్నమ్మ, భీమక్క, బజారమ్మ, మేఘాలత పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలిపినారు ఇంకా తదితరులు పాల్గొని విజయవంతం చేశారు

# విద్యార్థుల హక్కులను కాలరాసే ఉత్తర్వులను రద్దు చేయాలి.... ఎస్ఎఫ్ఐ




**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు ఆగస్టు 4 సోమవారం**




పాఠశాలల్లో విద్యార్థి సంఘాల ప్రవేశాన్ని నిషేధించిన ప్రభుత్వ ఉత్తర్వులను దగ్ధం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు.ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు తప్పవని హెచ్చరికసోమప్ప సర్కిల్ వద్ద నిరసన వ్యక్తం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు.ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ఎమ్మిగనూరు: విద్యార్థుల హక్కులను హరించేలా పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు మరియు ఇతర రాజకీయ పార్టీలు ప్రవేశించకుండా నిషేధిస్తూ ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఉత్తర్వులను భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఎమ్మిగనూరు పట్టణంలో సోమప్ప సర్కిల్ నందు ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు రాము అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించి, ఉత్తర్వుల కాపీలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్, పట్టణ అధ్యక్షుడు రాము మాట్లాడుతూ, “విద్యార్థి సంఘాలు రాజకీయం కోసం కాదని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, విద్యార్థులహక్కుల కోసం, విద్యా రంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాలు నిర్వహిస్తాయని. ఈ పద్ధతిలో విద్యార్థి సంఘాలపై నిషేధం విధించడం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్య అని ఆరోపించారు. ప్రధానంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ , కార్పొరేట్ పాఠశాలలన్నీ కూటమి ప్రభుత్వ నాయకులవేనని శ్రీ చైతన్య, నారాయణ, భాష్యం ఈ పాఠశాలల ఫీజుల దోపిడీని పుస్తకాలను అధిక ధరలు అమ్మకోవడానికీ, విద్యను వ్యాపారం చేసుకోవడానికి వారి మేలుకోసమే ఉత్తర్వులని జారీ చేయడం జరిగింది అన్నారు..విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, ప్రజా జీవితంపై అవగాహన, హక్కులు మరియు బాధ్యతలను విద్యార్థి సంఘాలు తెలియచేస్తాయని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు విద్యార్థి హక్కులపై దాడిగా భావిస్తూ, తక్షణమే వెనక్కి తీసుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన విద్యార్థి ఉద్యమాలు చెప్పడతామని హెచ్చరించారు.ఈ నిర్ణయం ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రతిబింబిస్తోందని, ఇది విద్యార్థుల అభివృద్ధికి పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. “విద్యార్థి సంఘాలను అణచివేయడమే లక్ష్యంగా ఉన్న ఈ ఉత్తర్వులు ఆమోదయోగ్యమయ్యే ప్రకారం లేవని. అన్ని ప్రజాస్వామ్యవాద శక్తులు ఈ దుర్నీతికి వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు యశ్వంత్, వినోద్, వెంకీ, అభిరామ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# పేదలకు పట్టాలిచ్చారు స్థలాలు చూపించలేదు తక్షణమే స్థలాలు చూపించాలి సిఐటియు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు ఆగస్టు 4 సోమవారం పట్టణ పరిధిలో సర్వేనెంబర్ 19 బార్ ఎటు ఎ3 20 ఈ సర్వే నంబర్ లో నిరుపేదలకు 2020లో గత ప్రభుత్వం పట్టాలిచ్చారు కానీ నేటికీ స్థలాలు చూపించలేదని సిఐటియు మండల కార్యదర్శి బి రాముడు సిఐటియు పట్టణ నాయకులు రాజు పట్టణ పేదలు ఎమ్మార్వో గారికి స్థలాలు చూపించాలని కోరారు గత ప్రభుత్వం సచివాలయాల దగ్గర ప్రజల కోసం ప్రజల సమస్యల కోసం అధికారులు పనిచేస్తారని చెప్పినప్పటికీ ఆచరణలో మాత్రం ఏ ఒక్క అధికారి మాత్రం పనిచేయడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు బడుగు బలహీన వర్గాల ప్రజలు ఇంటి అద్దెలు కట్టలేక సొంత ఇల్లు లేక అవస్థలు పడుతున్న పాలకులు ప్రభుత్వ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని పేదలు ఇచ్చిన అర్జీలను బుట్ట దాఖలు చేస్తున్నారని ఆరోపించారు పై తెలిపిన సర్వే నెంబర్లు వందల మంది పేదలు కు పట్టాలిచ్చారు తప్ప స్థలాలు చూపించలేదని చూపించాలని అడిగిన వారికి ఆఫీసుల చుట్టూ తిప్పుతున్నారు తప్ప పేదల సమస్యలు పరిష్కారం కావడం లేదని గత ప్రభుత్వం స్పందన పేరుతో కూటమి ప్రభుత్వం ప్రతి సోమవారం గ్రీవెన్స్ పెట్టినప్పటికీ పేదల సమస్యలు పరిష్కారం చేయడం లేదని సిఐటియు నాయకులు తెలిపారు తక్షణమే ఎమ్మార్వో పట్టాలిచ్చిన వారికి స్థలాలు చూపించాలని సిఐటి యు నాయకులు కోరారు అధికారుల నిర్లక్ష్యం చేస్తే బాధితులను సమీకరించి ఇచ్చిన పట్టాలకు స్థలాలు చూపించేంతవరకు ఆందోళన చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థల బాధితులు హాజరు కావడం జరిగింది

ఉత్తేజిత దినపత్రిక



## ఎమ్మిగనూరు పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మదర్ తెరిసా అమ్మానాన్న వృద్ధాశ్రమం నిర్మాణంకు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎన్నికలు ఆగష్టు 4 సోమవారంజే.చక్రవర్తి సివిల్ కాంట్రాక్టర్ (హైదరాబాద్) విజయవాడ వ్యవస్థాపకులు సింగనేటి నరసన్న కు 80,000/- వే రూపాయలు విలువగల పై కప్పు రేకులు అందజేత ముందుగా వ్యవస్థాపకులు సింగనేటి నరసన్న అధ్యక్షులు ప్రతిభారతి కర్నూలు జిల్లా అధ్యక్షులు సాతర్ల ప్రసాద్ లు జే.చక్రవర్తి సివిల్ కాంట్రాక్టర్ గారికి బ్రోచర్ అందజేసి సేవా కార్యక్రమాలను పంచుకున్నారు వారు మాట్లాడుతూ మీరు చేస్తున్నటువంటి ఈ సేవా కార్యక్రమాలు చాలా గొప్పవి అందరు చేయలేరు ఆశ్రమానికి నా వంతు ఏంకావాలని అడిగి తెలుసుకున్నారు ఆశ్రమం షెడ్డు నిర్మాణంకు మీకు తోచిన సహాయం అందించాలనికోరగా 80 వేల రూపాయలు విలువగల రేకులు 18 అడుగులు లెంత్ 3:30 అడుగులు వెడల్పు 5.5 జీరో సైజు గల ముప్పైరేకులను ఇవ్వడం జరిగింది పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ కమిటీ సభ్యులు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు మదర్ తెరిసా అమ్మ నాన్న వృద్ధాశ్రమం నిర్మాణానికి ఇసుక సిమెంట్ కంకర ఇనుము మొదలగునవి దాతలు సహాయం అందించాలని కోరుచున్నాము

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 302 అర్జీలు

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి : జాయింట్ శుభం బన్సల్

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,ఏప్రిల్ 21**



ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్)కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్య వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జలకు పరిష్కారం చూపాలన్నారు. జాయింట్ కలెక్టర్ పాటు డి ఆర్ ఓ నరసింహులు, తదితర అధికారులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూ -163, పంచాయతీ రాజ్ -17, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -11, పౌర సరఫరాల శాఖ - 12, స్కూల్ ఎడ్యుకేషన్ - 8, గురుకుల పాఠశాల- 17, ఎండోమెంట్ -2, అటవీశాఖ -1, సమగ్ర శిక్ష -3, రూరల్ పావర్టీ -15, పబ్లిక్ హెల్త్ - 8, ఇరిగేషన్ - 1, కో- ఆపరేటివ్ సొసైటీ - 1, తుడా - 1, విద్యుత్ శాఖ -6, పోలీస్ బి 18, రూరల్ వాటర్ సప్లై ,-1, జి ఎస్ డబ్ల్యూ ఎస్ - 4, జాతీయ రహదారులు- 1, హయ్యర్ ఎడ్యుకేషన్ -2, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ -,1 ఎంప్లాయిమెంట్ -1, వ్యవసాయ శాఖ -2, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ -2, రోడ్స్ అండ్ బిల్డింగ్ - 2, వికలాంగులు శాఖ -1, టీటీడీ - 1 మొత్తం 302 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

## నేటి సోమవారం ఉదయం కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార శాఖ గౌ. మంత్రివర్యులు కొలుసు పార్థసారథి

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి,ఆగస్టు 4:**



నేటి సోమవారం ఉదయం గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార శాఖ గౌ. మంత్రివర్యులు కొలుసు పార్థసారథి కుటుంబ సమేతంగా తిరుమల స్వామివారిని దర్శించుకున్నారు.

స్వామివారిని దర్శించుకున్న అనంతరం మంత్రివర్యులు మీడియాతో మాట్లాడు తూ.. జిల్లాలో వర్షపాతం నమోదైనందున రిజర్వాయర్లన్నీ నిండి నీళ్లతో కళకళలాడుతున్నాయని, అలాగే రైతులు కూడా వ్యవసాయం పాడి పాడిపంటలు బాగుండాలని భగవంతున్ని ప్రార్థించానని అన్నారు. అలాగే గౌ. ముఖ్యమంత్రి గారి ఆలోచన దృష్ట్యా 2047 విజన్ ఏదైతే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా రాష్ట్రంలోని యువత అందరూ అభివృద్ధి చెందాలనే దిశగా తపిస్తున్నారని ఆయన కల నెరవేరాలని భగవంతున్ని ప్రార్థించానని అన్నారు. అదే కాకుండా రాష్ట్రంలో ఎక్కడా కూడా విద్వేషాలు ప్రబలకుండా, ఎవరైనా విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా అటువంటి ప్రయత్నాలను భగవంతుడు అణగదొక్కే ప్రయత్నం చేయాలని ప్రజలందరూ వారి వారి కుటుంబాలలో శాంతియుత జీవనం గడపాలని ఆ భగవంతుని మనస్పూర్తిగా కోరుకున్నానని అన్నారు.

## ఐసిడిఎస్ వర్కర్లకు నాణ్యతలేని సెల్ఫోన్లో ఇబ్బంది పడుతున్న వర్కర్ల ఐసీడీఎస్

### అధికారులకు సెల్ ఫోన్లు అప్పగింత ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పిలుపుమేరకు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఆగస్టు 4 సోమవారం ఐసిడీఎస్ ప్రాజెక్టు పరిధిలో నాణ్యతలేని టు జి సెల్ ఫోన్లు అధికారులకు అప్పగించడం జరిగింది. ఏపీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్టు కార్యదర్శి బి గోవర్ధనమ్మ సహాయ కార్యదర్శి ఎస్ నాగలక్ష్మి అధ్యక్షులు కే శైలజ ఉపాధ్యక్షులు ఎంపీ నీరజ మీరు మాట్లాడుతూ ఏళ్ల తరబడి టు జి సెల్ ఫోన్ల వల్ల వర్కర్లు పోషణ్ ట్రాకర్ బాల సంజీవిని యాపులు సరిగా రాక అనేకమంది వర్కర్లు అనారోగ్యానికి పాలయ్యారని ఆవేదన వ్యక్తపరిచారు ఓటిపి రావాలని ఫోటోలు రావాలని గర్భవతులు బాలింతలు 05 ఇయర్స్ సమాచారం రావాలని ఐసిఐసి అధికారులు ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు ఈ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి పాలకులకు అధికారులకు శిశు సంక్షేమ శాఖ మంత్రి గారికి తెలిపిన ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తపరిచారు గత్యంతరం లేక సెల్ ఫోన్లు పనిచేయనంతన ఐసిడిఎస్ అధికారులకు ముకుమ్మడిగా సెల్ఫోన్లో వాపాస్ ఇవ్వడం జరిగింది నేటి నుండి నాలుగు ఎనిమిది 25 పోషన్ ట్రాకర్ బాల సంజీవిని యాపులను రద్దు చేస్తామని ఐసిడిఎస్ అధికారులకు తెలిపారు తక్షణమే అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ ప్రధాన సమస్యలైనా కనీస వేతనం

26,000 ఇవ్వాలని ఐదు లక్షల రూపాయలు గ్రాచివుట్ ఇవ్వాలని పెన్షన్ సౌకర్యం కల్పించాలని 62 సంవత్సరాల సర్వీసు చేయాలని తదితర డిమాండ్లతో వర్కర్లు ప్రభుత్వానికి తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు పి గోవిందు బి రాముడు సెక్టర్లు లీడర్స్ గ్రేస్ అమ్మ మేరీ శారద వరలక్ష్మి అరుణమ్మ లక్ష్మీదేవి భాగ్యమ్మ సునీత చిట్టెమ్మ కుసుమ కుమారి గాయత్రి హేమలత శంషు యు ఏం నాగలక్ష్మి మున్ని సునందమ్మ బండలత సావిత్రి తదితరులు పాల్గొన్నారు

## 15 ఆగస్టు నుంచి మహిళా శక్తీ .. ఆర్. టీ. సి. బస్సులలో అమలుకు సిద్ధం అవుతున్న ఆర్ టీ సి సిబ్బంది.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఆగస్టు 4 సోమవారం మహిళా శక్తి యోజన ఆడవారికి టికెట్లు ఎలా ఇష్యూ చేయాలి అన్న విషయమై స్థానిక డిపో మేనేజర్ సి. మద్దిలేటి నాయుడు సిబ్బందికి ట్రైనింగ్ ఇచ్చారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ బి.వి జయ నాగేశ్వర్ రెడ్డి కొత్త బస్సుల ను ఓపెనింగ్ చేయుటకు సుమారు ఏపీఎస్ఆర్టీసీ ఎమ్మిగనూరు బస్టాండుక్కు నాలుగు సార్లు రావడం జరిగింది. వచ్చిన ప్రతిసారి మహిళలకు ఉచిత బస్సులను త్వరలోనే ప్రారంభిస్తామంటూ చెప్పడం జరిగింది. ఈ విషయమై జయ నాగేశ్వర్ రెడ్డి సీఎం చంద్రబాబు నాయుడు గారిని, రవాణా శాఖ మాత్యుల వారిని పదేపదే గుర్తు చేసి ఎట్టకేలకు పంద్రాగస్టు రోజు మహిళలకు ఉచిత బస్సు ప్రారంభాన్ని చేయడానికి సిద్ధం చేశారు. ఈ సందర్భంగా స్థానిక డిపో మేనేజర్ గారికి ఆయన ఇచ్చిన ఇన్స్ట్రక్షన్ ప్రకారం డిఎం డ్రైవర్ కండక్టర్లకు ఏ విధంగా ఈ పోస్ట్ మిషన్ ను ఆపరేట్ చేయాలో స్వయంగా సిస్టం సూపర్వైజర్ గారిని మరియు నేషనల్ మజ్దూర్ యూనియన్ కార్యదర్శి ముస్తాక్ అహ్మద్, ఈ యు కార్యదర్శి ఎం ఎస్ వసూలు మరియు డ్రైవర్ సామేలు, కండక్టర్ బజారప్ప లతో ఎలా ఆపరేట్ చేసి టికెట్ను ఇవ్వాలో నేర్పించారు. ఈ కార్యక్రమం ఆగస్టు 4,5,6 తేదీలలో జరుగుతుందని తదుపరి ప్రభుత్వం నుంచి ఏ విధమైన ఇన్స్ట్రక్షన్స్ వస్తే అలా నడుచుకోవాలని మహిళలకు ఇబ్బంది కలగకుండా బస్సుల సంఖ్యను కూడా పెంచుతున్నామని ఈ సందర్భంగా డిపో మేనేజర్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి బస్టాండ్ డెవలప్మెంట్ చేయటం గాని, మన డిపోకు కొత్త బస్సులు రావడానికి కానీ అదే కాకుండా మరికొన్ని పల్లె వెలుగు బస్సులు తెప్పించుటకు గాని ఆయన కృషి చేశారని ఆయన దీని సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని డిపో మేనేజర్ పత్రిక ముఖ్యంగా తెలియజేశారు.

## ఆర్టీసీ ఆన్ కాల్ డ్రైవర్స్ సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి: ఏఐటీయూసీ

**ఆర్టీసీ డిపో కార్యదర్శి శ్రీనివాసులు పిలుపునిచ్చారు**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు ఆగస్టు 4 సోమవారం ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ఆన్ కాల్ డ్రైవర్స్ గా పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై పోరాటాలకి సిద్ధంగా ఉండాలని లిఆర్టీసీ డిపో కార్యదర్శి శ్రీనివాసులు పిలుపునిచ్చారు.

అనంతరం ఆదివారం రోజున స్థానిక ఎఐటియుసి కార్యాలయంలో ఆర్టీసీ ఆన్ కాల్ డ్రైవర్స్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఎఐటియుసి తాలూకా అధ్యక్షుడు వీరేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డిపో కార్యదర్శి శ్రీనివాసులు,ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ మాజీ నాయకులు ఎర్ర స్వామి మాట్లాడుతూ ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ఆన్ కాల్ డ్రైవర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి పని చేస్తున్న వీరికి కనీసం గుర్తింపు కార్డు లేకపోవడం మరియు ఆర్టీసీ అధికారుల వేధింపులకు గురికావడం జరుగుతుందని వారు తెలిపారు. అంతేకాకుండా వీరు విధుల్లో ఉన్న సందర్భంలో ఏవైనా ప్రమాదాలు జరిగినా ఆర్టీసీ అధికారులు ఏం మాత్రం స్పందించారని పైగా వీరనే బలి చేయడం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీలో రెగ్యులర్ డ్రైవర్స్ తో పాటు అన్ కాల్ డ్రైవర్స్ సమాన పనిచేయడం జరుగుతుందని వారు గుర్తు చేశారు.కాబట్టి పొట్ట కూడు కోసం పనిచేస్తున్న అన్ కాల్ డ్రైవర్స్ న్యాయమైన సమస్యలను పరిష్కరించి వారిని ఆదుకోవాలని వారు తెలిపారు.

ఈ సమావేశంలో ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి తిమ్మగురుడు, సహాయ కార్యదర్శి జి రంగన్న పాల్గొన్నారు. అనంతరం అన్ కాల్ డ్రైవర్స్ నూతన కమిటీని

ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా: జీ రంగన్నగౌరవ సలహాదారులు: ఎర్రి స్వామిఅధ్యక్షులు: జి సోమేష్కార్యదర్శి :

జి కిషోర్కోశాధికారి: యు నవీన్ కుమార్ఉపాధ్యక్షులు: వలిసలహాదారుడు: ఎంసీఎన్ రావు,కమిటీ సభ్యులు: నాగరాజు,ఏవీ రెడ్డి,జే భాష ,రమేష్,కేహెచ్ రెడ్డి ,శివకృష్ణ,ఈఎన్ గౌడ్,ఓబీ రెడ్డి,ఎస్ఎస్ వలి, శ్రీహరి,సైఫుల,లోకేష్, నాగరాజు, పాల్గొన్నారు

## నిరంతరం నిత్య అన్నదానం కళాశాల విద్యార్థులకు.. పూర్వ విద్యార్థుల సంఘం..

**ఉత్తేజిత ప్రతినిధి..**
**నందికొట్కూర్ ఆగస్టు04**




ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిరంతర మధ్యాహ్న భోజన కార్యక్రమం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందికొట్కూరులో మొట్టమొదటిసారిగా కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కళాశా లలో చదువుతున్న విద్యార్థులకు నిరంతరం ప్రతిరోజు మధ్యాహ్నం భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఇది ఎంతో పవిత్రమైన పుణ్య కార్యక్రమంగా భావించి మేమంతా ఏకమై ముందుకు వచ్చామని పూర్వ విద్యార్థుల సంఘ నాయకులు తెలియజేశారు. సంఘ అధ్యక్షులు శ్రీరామ శ్రీకృష్ణ థియేటర్ల యజమాని శ్రీ బి రామిరెడ్డి గారు,

నవనంది హై స్కూల్ కరస్పాండెంట్ శ్రీ బి శ్రీధర్ గారు, శ్రీహరి సర్వోత్తమ రెడ్డి గారు వారి చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా ప్రారంభించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం విద్యార్థులకు నిరంతర అన్నదాన కార్యక్రమం ద్వారా ఎల్లప్పుడు తమ తోడ్పాటు ఉంటుందని

కళాశాల అభివృద్దే తమ అభివృద్ధి అని , ఎల్లప్పుడూ తమ సహాయం ఈ కళాశాల ప్రతి విషయంలో ఉంటుందని సగర్వంగా తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ సునీత గారు మాట్లాడుతూ కళాశాల పూర్వ విద్యార్థులు చేస్తున్న ఈ అన్నదాన సహాయానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో ఉన్న అన్ని సౌకర్యాలను సద్వినియోగపరచుకోవాలని, ఎక్కువ సంఖ్యలో కళాశాలలో చేరాలని తెలిపారు. ఈ కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ ఎం అన్వర్ హుస్సేన్ మాట్లాడుతూ అడిగిన వెంటనే ముందుకు వచ్చివిద్యార్థులకు అన్నదానం చేస్తున్న వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ పి వేణు శ్రీ భూపాల్ ఖాజా బాషా ఆర్ట్ శ్రీను శ్రీరంగస్వామి శ్రీ జార్జ్ ఏ సురేష్ ఇంకా ఎందరెందరో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతువులు, విద్యార్థిని విద్యార్థులు అందరూ ఏకమై ఎంతో ఘనంగా ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసి కళాశాల పూర్వ విద్యార్థుల సంఘ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన- ఎమ్మెల్యే కోట్ల

**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి**



: బేతంచర్ల పట్టణానికి సమీపంలోని బనగానపల్లె వేలే రహదారిలో ఉన్న కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాలలో కొందరు విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యారు.ఈ నేపథ్యంలోఘటనపై పూర్తి సమాచారం సేకరించేందుకు,విద్యార్థుల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,పాఠశాలను పరిశీలించారు.అనారోగ్యానికి గురైన విద్యార్థుల గురించి ప్రిన్సిపల్ అబిదా బేగం,ను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు జరుగుతే చర్యలు తప్పవని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకొని వారికి అవసరమైన బెడ్షీట్లు త్వరలో అందజేస్తామని ప్రకటించారు.అలాగే, దాతల సహకారంతో అవసరమైన సెల్ఫులు,బట్టలు ఆరవేసుకోడానికి కడ్డీలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అలాగే పిల్లలకు కడుపునిండా టిఫిన్ పెట్టాలన్నారు.విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు.మండల అధికారులు తప్పనిసరి మండలంలోగల అన్ని హాస్టలను వారానికి ఒకసారి అయినా తనిఖీ చేసి,సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగమణి,ఎంపీడీవో ఫజల్ రెహమాన్, ఎంఈఓ సోమశేఖర్,డాక్టర్స్ సాగరిక,తస్లీమా, ప్రియాంక,అబ్దుల్ అలీమ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పిజిఆర్ఎస్ లోని దరఖాస్తును పరిష్కరిస్తాం: తహసిల్దార్ వెంకటలక్ష్మి

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ఆగస్టు 4**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక లోని ప్రతి దరఖాస్తును నిర్ణీత సమయంలో నాణ్యతగా పరిష్కరిస్తామని తహసిల్దార్ ఈరాంరెడ్డి వెంకటలక్ష్మి అన్నారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఏడు దరఖాస్తులు వచ్చాయని ఆమె తెలిపారు. ఉమ్మడి ఎల్పిఎం కు సంబంధించి మూడు దరఖాస్తులు వచ్చాయని అలాగే, ఈర్లదిన్నె గ్రామానికి చెందిన రాముడు, కంపాడు గ్రామానికి చెందిన ఉప్పరి చిన్న నరసింహుడు, తమ పొలంలో కొలతలు తేడాలు ఉన్నాయని పొలం కొలచాలని దరఖాస్తులు వచ్చాయని, అలాగే బ్రాహ్మణ దొడ్డి గ్రామానికి చెందిన కె రాముడు పాసుబుక్ కొరకు దరఖాస్తు చేసుకున్నారని, బురాన్ దొడ్డి గ్రామానికి చెందిన పెద్దయ్య అనే వ్యక్తి తమ పొలం కోర్టు కేసులో ఉందని ఇతరులు ఎవరు ఆ పొలంలోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

# తెల్లబట్టలపై మరకలు పోతాయ్..







తెల్ల బట్టలు వేసుకోవడానికి ఎంత బావుంటాయో.. వాటిని మెంటెయిన్ చేయడం కూడా అంతే కష్టం. ముఖ్యంగా కాలర్, అండర్ ఆర్మ్స్ మీద మరకలు అలానే ఉండిపోతాయి. ఏం చేస్తే ఈ మరకలు పోతాయో అస్సలు తెలియవు. అందుకే ఇప్పుడు చెప్పే ఈ టిప్స్‌తో సమస్యని దూరం చేసుకోండి. వైట్ క్లాత్స్‌పై ఏ చిన్న మరక పడినా అది వదలడం చాలా కష్టం. అందుకే వాటిని సెపరేట్‌గా ఉతకండి. ఇతర బట్టలతో కలిపి ఉతకొద్దు. ఎందుకంటే, వాటి రంగులు తెల్ల బట్టలకి అంటుకుని మొండి మరకల్లా మారతాయి. వీటిని కెమికల్స్‌తో నిండిన సబ్బు, డిటర్జెంట్ లిక్విడ్స్‌తో రుద్దితే ఉన్న తెల్లదనం తగ్గిపోతుంది. తెల్లని బట్టల్ని ఎక్కువసేపు ఎండలో ఆరబెట్టొద్దు. కొద్దిసేపు ఆరబెడితే చాలు. ఎక్కువగా వేడి ఉన్న ప్రాంతంలో ఆరేస్తే కలర్ చేంజ్ అవుతాయి. కాబట్టి, అలా చేయకండి.
చాలా మంది బట్టలకి బ్లీచ్ వాడుతుంటారు. వీటిని వాడాలనుకుంటే కాటన్ వాటికి వాడండి. అన్ని బట్టలకు వద్దు. వీటిని వాడడం వల్ల బట్టలు పాడయ్యే అవకాశం ఉంది. చాలా మంది బట్టలు తెల్లగా మారాలని ఎక్కువగా సబ్బు వాడతారు. దీని వల్ల తెల్ల బట్టలపై మురికి పోతుంది. కానీ, తెలుపుదనం తగ్గుతుంది. కాబట్టి, కొద్దిగా మాత్రమే సబ్బుని వాడండి. నీలిరంగు.. ఆప్టికల్ బ్రైటెనర్స్‌ని పిలిచే నీలిరంగుని వాడతారు. వీటిని వాడితే బట్టలు తెల్లగా మారతాయి. ఈ బ్లూయింగ్ ఏజెంట్‌ని వాషింగ్ మెషిన్‌లో డిటర్జెంట్ డిస్పెన్సర్‌కి జోడించవచ్చు. నిమ్మరసం.. నిమ్మరసం కూడా తెల్ల బట్టలపై మరకల్ని ఈజీగా దూరం చేస్తుంది. ఇందులోని బ్లీచింగ్ ఏజెంట్‌లా పనిచేస్తుంది. ఇది తెల్లని బట్టలపై మురికిని దూరం చేస్తుంది. ఇందుకోసం ముందు రోజు నిమ్మకాయ రసాన్ని మరకలపై రాసి వేడి నీటిలో నానబెట్టండి. హైడ్రోజన్ పెరాక్సైడ్.. అదే విధంగా, డిటర్జెంట్‌కి హైడ్రోజన్ పెరాక్సైడ్‌ని కలపండి. తెల్లని బట్టల కాలర్లు, అండర్ ఆర్మ్స్ ప్రాంతాల్లోని మురికిని దూరం చేసేందుకు వాడొచ్చు. ఇలా చేయడం వల్ల చాలా వరకూ మరకలు దూరమవుతాయి.

# ఎక్కువ రోజులు తాజాగా ఉండాలంటే....






సమ్మర్‌లో కూరగాయలు, పండ్లు త్వరగా వాడిపోతాయి. అలా కాకుండా ఉండాలంటే వీటిని ఎలా స్టోర్ చేసుకోవాలో తెలుసుకోండి. సాధారణంగా చాలా మంది ఫ్రిజ్‌లో పండ్లు, కూరగాయలు పెడుతుంటారు. ఎందుకంటే ఫ్రిజ్‌లో వీటిని పెడితే ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి. కానీ, కొన్నిసార్లు పండ్లు, కూరగాయల్ని ఫ్రిజ్‌లో పెట్టినా పాడవుతుంటాయి. దీనికి కారణాలు ఏంటి. ఎందుకిలా త్వరగా పాడవుతాయి. మరి వీటిని ఎక్కువ రోజులు తాజాగా ఉండాలంటే ఏం చేయాలో తెలుసుకోండి.
అన్నింటిని ఒకేదగ్గర వద్దు.. కూరగాయలు, పండ్లలో చాలా ఎంజైమ్స్ ఉంటాయి. వీటిని అన్నింటిని ఒకేదగ్గర పెడుతుంటారు చాలా మంది. దీంతో కొన్ని కూరగా యలు, పండ్లు ఇథలీన్‌ని ఉత్పత్తి చేస్తాయి. దాంతో అవి త్వరగా కుళ్ళిపోతాయి. అటువంటి కూరగాయలు, పండ్లని ఎలా స్టోర్ చేయాలో తెలుసుకోండి. క్యాబేజీ.. క్యాబేజీ కూడా తాజాగా ఉండాలంటే స్వచ్ఛమైన గాలి అవసరం. అందుకే, యాపిల్స్, పుచ్చకాయలు, కివీస్ వంటి పండ్లతో వీటిని కలిపి పెట్టొద్దు. ఇవన్నీ కూడా ఇథలీన్‌ని రిలీజ్ చేసే పండ్లు. కాబట్టి, వీటికి దూరంగా ఉంచి స్టోర్ చేయడం అవసరం.
సోరకాయతో వద్దు.. సోరకాయ, పొట్లకాయ వంటి కూరగాయల్ని యాపిల్, ద్రాక్ష, అంజీర్ వంటి పండ్లతో కలిపి ఒకే దగ్గర స్టోర్ చేయొద్దు. ఎందుకంటే ఇవి కూడా ఇథలీన్‌ని రిలీజ్ చేస్తాయి. దీంతో త్వరగా పాడవుతాయి.బ్రకోలీతో ఫ్రూట్స్ వద్దు.. బ్రకోలీతో ఫ్రూట్స్ వద్దు.. బ్రకోలీకి ఇథలీన్ పడదు. కాబట్టి.. మీరు దీనిని ఆపిల్, అత్తి, ద్రాక్ష పండ్ల వంటి ఇథలీన్ ఉత్పత్తి చేసే పండ్లతో బ్రకోలీని పెడితే అది త్వరగా పాడవుతుంది. అందుకే వాటిని ఈ పండ్లతో కలిపి పెట్టొద్దు.. ఆకుకూరలతో ఇవి వద్దు.. ఆకు కూరలు తాజాగా ఉండాలంటే వాటిని సెపరేట్‌గా ప్యాక్ చేసి పెట్టాలి. వీటికి దగ్గర్లో పుచ్చకాయ, ద్రాక్ష, యాపిల్స్ వంటి ఇథలీన్ రిలీజ్ చేసే పండ్లతో కలిపి పెట్టొద్దు. దీని వల్ల ఆకుకూరలు త్వరగా పాడవుతాయి. అందుకే వీటికి సెపరేట్‌గా పెట్టండి.

# గులాబీ మొక్కకి పూలు ఎక్కువ పూయాలంటే...

వర్షాలు మొదలయ్యాయి. ఈ సమయంలో చాలా మంది మొక్కలు పెడుతుంటారు. పూ మొక్కలు అంటే చాలా మందికి ఇష్టం. ఇందులో గులాబీలు ప్రత్యేకం. మరి ఆ చెట్లకి పువ్వులు ఎక్కువగా పూయాలంటే ఏం చేయాలి.
గులాబీ మొక్కకి పూలు ఎక్కువ పూయాలంటే ఇలా చేయండి.. కొంతమంది మొక్కలు పెంచుతారు. అలాంటప్పుడు కొన్ని పొరపాట్లు కూడా ఉంటాయి.
అలానే గులాబీ మొక్కలు పెంచేటప్పుడు కూడా కొన్ని తప్పులు చేస్తుంటారు. మొక్కలు ఆరోగ్యంగా పెరగాలంటే మనం కొన్ని విషయాలు పాటించాలి. అప్పుడే అవి ఎక్కువ పూలు పూస్తాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం. కొనేటప్పుడు.. మీరు గులాబీ మొక్కను కొనేటప్పుడు ఆల్రెడీ పూలు ఉంటే వాటిని తీసి వేయండి. అప్పుడే కొమ్మలు మాత్రమే పెరుగుతాయి. గులాబీ మొగ్గలు వస్తాయి. కాబట్టి, కొనేటప్పుడు ఏమైనా పూలు వుంటే తీసేయండి. ఎక్కడ నాటాలి.. గులాబీ మొక్కల్లో చాలా రకాలు ఉన్నాయి. కాబట్టి, మనం ఏది కొంటున్నామో కూడా తెలుసుకోవాలి. గులాబీలను వెలుతురు ఉన్న ప్రదేశంలో పెట్టాలి. రెగ్యులర్‌గా ప్లేసెస్ మార్చొద్దు. తర్వాత దీనికి మంచి కంపోస్ట్ రిచ్ మట్టిని వాడాలి. కనీసం




రెండు అడుగుల లోతులో గులాబీలను నాటండి. మీరు కంపోస్ట్, మట్టిని కలిపి వాడొచ్చు.
నీరు పోయడం.. గులాబీలకు నీరు పోయడం కూడా చాలా ముఖ్యం. పొడి వాతావరణంలో నీరు సరిగ్గా పట్టాలి. నీరు పోసేటప్పుడు ఆకులపై నీరు పడకుండా చూడాలి.
వేప మిశ్రమం.. గులాబీ మొక్కలు ఆరోగ్యంగా ఉండాలంటే మట్టితో పాటు వేప పొడి కలిపి గులాబీ మొక్కలు నాటాలి. ఇది ఎక్కువగా ఎరువుల దుకాణాల్లో దొరుకుతుంది ఇలా నాటితే పురుగులు పట్టకుండా మొక్కలు ఆరోగ్యంగా ఉంటాయి. రాలుతున్న పూలు.. ఎప్పటికప్పుడు రాలే పూలను తీసేయాలి. దీని వల్ల కొత్త పూలు వస్తాయి. గులాబీలు వసంతకాలం నుండి చివరి శరదృతువు వరకు వికసిస్తాయి. వాటిని చూసినప్పుడల్లా రాలుతున్న పూలని తీసేయాలి.
పురుగు మందులు.. అదే విధంగా, గులాబీ మొక్కలకి బయట దొరికే పురుగు మందులు బదులు ఇంట్లోనే కొన్ని సహజ క్రిమి సంహారకాలు తయారు చేయొచ్చు. అందుకోసం వేపాకులు తీసుకుని అందులో వెల్లుల్లి తొక్క వేసి మొత్తగా మిక్సీ పట్టి ఈ మిశ్రమాన్ని ఫిల్టర్ చేసి స్ప్రే బాటిల్‌లో వేయాలి. దీనిని స్ప్రే చేస్తుంటే చీడపీడలు, కీటకాలు, చీమలు వదులుతాయి.




# పిల్లల గది ఇలా డిజైన్ చేస్తే..





పిల్లల రూమ్ డిజైన్ చేయడం.. తల్లిదండ్రులకు ఎంతో సంతోషాన్ని ఇస్తుంది. పిల్లలకు నచ్చేలా, వారి ఇష్టాలకు అనుగుణంగా రూమ్ డిజైన్ చెయ్యాలనుకుంటారు. పిల్లల రూమ్ ఎలా డిజైన్ చేయాలో ఈ స్టోరీలో చూద్దాం. తల్లిదండ్రులకు ఎప్పుడూ ఎగ్జైటింగ్‌గానే ఉంటుంది. పిల్లల గది డిజైన్ చేయడం అంత ఈజీ కాదు. పిల్లలకు ఏమి ఇష్టం, ఆసక్తి, వారి ఆలోచనలను దృష్టిలో ఉంచుకుని వారి గదిని అలంకరించాలి. చిన్నారుల్లో సృజనాత్మక శక్తిని మేల్కొలిపేలా, ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని కలిగించేలా వాళ్ల గది డిజైనింగ్ ఉండాలి. పిల్లలకు అదే ప్రపంచం.. ఆ గదిలోనే ఆడతారు, చదువుకుంటారు, నిద్రపోతుంటారు. పిల్లల రూమ్ డిజైన్ చేసేప్పుడు.. గుర్తుపెట్టుకోవలసిన ముఖ్యమైన విషయాలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.
పిల్లలు ఎక్కువగా ముదుర రంగులను ఎక్కువగా ఇష్టపడుతూ ఉంటారు. వారి రూమ్‌లో ఒకే గోడకు ముదురు రంగులు వేయించండి. మానసిక శాస్త్రవేత్తల అంచనాల ప్రకారం చిన్న పిల్లలు ఎరుపు, నీలం, పసుపు రంగులను ఎక్కువగా ఇష్టపడుతూ ఉంటారు. ఇవి కాకుండా ఆకుపచ్చ, పర్పుల్ కూడా వారికి నచ్చుతాయి. మొత్తం అంతా ఒకే రంగు కాకుండా గదిలో వేర్వేరు చోట్ల వేర్వేరు రంగులను వేయించండి. ఒక గోడ మీద కార్టూన్‌లు, బొమ్మలు, వాళ్ల ఫేవరెట్ కార్టూన్, కథల్లోని పాత్రలను గోడ మీద వేయించవచ్చు.
కార్టూన్లు, బొమ్మలతో వాల్‌పేపర్లు వస్తున్నాయి. వాటిని గోడమీద అంటించొచ్చు. ప్రయాణాలంటే ఇష్టపడుతున్నా, వారిలో అటువంటి ఆలోచనలు తేవాలన్నా ప్రపంచ పటం వాల్‌పేపర్‌గా ఉంటే బావుంటుంది. స్టార్స్, ట్రైయాగిల్స్, సర్కిల్ లాంటి పిల్లలకు స్పషల్‌గా ఉంటాయి.
చిన్నారుల కోసం ఫర్నీచర్, మంచం లాంటివి కొనేప్పుడు ఆకారాల్లో, రంగుల్లో ఆకర్షణీయంగా, భిన్నంగా ఉండేట్టు చూడాలి. బెడ్ అందంతో పాటు పిల్లల భద్రత, సౌకర్యాలకు కూడా ప్రాధాన్యమివ్వాలి. పిల్లల పరుపు మరీ గట్టిగా ఉండకుండా చూసుకోవాలి. కొద్దిగా మెత్తగా ఉంటే పిల్లలు ఇష్టపడతారు. ఎక్కువ మంది పిల్లలు ఉన్నట్లయితే ప్లేస్ అడ్జెస్ట్‌మెంట్ చాలా ముఖ్యం. ఈ పరిస్థితి ఉంటే.. బంక్ బెడ్‌లు, ట్రండల్ పుల్ అవుట్ బెడ్‌లు ఎక్కువ స్థలాన్ని ఆక్రమించవు. కొన్ని ఫర్నిచర్ ఐటెమ్‌లలో, డ్రాయర్‌లను బంక్ బెడ్ మెట్లలోకి నిర్మించవచ్చు స్టడీ ఎసెన్షియల్‌లను స్టోర్ చేయడానికి వీటిని ఉపయోగించవచ్చు. పిల్లలు చదువుకోవడానికి ఓ మూల టేబులు, చైర్ ఎరేంజ్ చెయ్యాలి. మంచంలోనే చాక్‌బోర్డులను ఏర్పాటు చేసుకోవడం ఇప్పటి పిల్లల గదుల ప్రత్యేకత. పిల్లలు యాక్టివ్‌గా ఉంటారు. వాళ్ల గదిలోనే అటూ ఇటూ తిరుగుతూ ఆడుతూ ఉంటారు. వాళ్ల సేఫ్టీని దృష్టిలో ఉంచుకుని రూమ్ డిజైన్ చేయడం మంచిది. ఫర్నిచర్ స్ట్రాంగ్‌గా, క్వాలిటీగా ఉండేలా చూసుకోవాలి. ఫర్నిచర్ అంచులు గుండ్రంగా ఉండాలి. రాత్రిళ్లు నిద్రపోయే ముందు లైట్స్ ఆఫ్ చేస్తే పిల్లలు కొత్తలో భయపడతారు. చీకట్లో కూడా మెరిసేలా సీలింగ్‌కు మెటాలిక్ రంగులు వేస్తే చీకట్లోనూ భయం లేకుండా నిద్రపోతారు. పిల్లల గదిలో కంటికి శ్రమ కలిగించని ఫ్లోరోసెంట్ బల్బులను వాడాలి.

# ఏసి కచ్చితంగా రిపేర్ చేయించాలి..

ఎండాకాలంలో చాలా మంది ఏసీలు వాడుతుంటారు. వీటిని ఎప్పటికప్పుడు జాగ్రత్తగా మెంటెయిన్ చేయాలి. లేకపోతే దీనిని ఆస్వాదించలేం. కొన్ని ప్రాబ్లమ్స్ వచ్చినప్పుడు వాటిని గుర్తించి రిపేర్ చేస్తే మంచి కూలింగ్ ఫీల్‌ని పొందగలం. అవేంటో ఇప్పుడు చూద్దాం. వేడి గాలి వచ్చినప్పుడు.. చాలా మంది ఏసీలను ఆస్వాదించాలనుకుంటారు వీటిని కొన్న కొత్తలో చల్లగా ఊటీలోనో, కొడైకెనాల్‌లోనో ఉన్నట్లుగా అనిపిస్తుంది. కానీ, రోజులు గడిచేకొద్దీ ఏసీ నుంచి వేడి గాలి వస్తుంటుంది. అలాంటప్పుడు ఏం చేయాలంటే.. ఏసి టెంపరేచర్‌ని రూమ్ టెంపరేచర్ కంటే తక్కువగా సెట్ చేయండి. అయినా వేడి గాలి వస్తుంటే ఓ సారి రిపేర్ చేయించడం మంచిది. గాలి రాకపోతే.. అదే విధంగా కొన్నిసార్లు సరిగ్గా గాలి రాదు. వెంటిలేషన్ లేకపోతే ఇలా జరుగుతుంది. మీ ఏసీ కెపాసిటీ సరిగ్గా లేకపోతేనే ఇలా అవుతుంది. కాబట్టి, ఓ సారి సర్వీసింగ్ చేయించడం మంచిది. దీని వల్ల ఏసి సరిగ్గా పనిచేస్తుంది. దీంతో పాటు కొంతమంది ఏసీలు ఆన్ చేసినప్పుడు ఎక్కువగా సౌండ్ వస్తుంటుంది. అలా రాకుండా ఉండాలంటే కచ్చితంగా ఓ సారి ఏసీ రిపేర్ చేయించాల్సిందే.. ఎక్కువగా చలిగా అనిపించినప్పుడు.. సాధారణంగా రూమ్ టెంపరేచర్ చల్లగా ఉంచేందుకే ఏసీలను వాడుతుంటారు. వీటికి అనుగుణంగానే ఏసీలు వాడినప్పుడు రూమ్ టెంపరేచర్ చల్లగా అయితే, ఆపరేటింగ్ సిస్టమ్ దానంతట అదే ఆఫ్ అవుతుంది. అలా జరగకుండా రూమ్‌లో ఇంకా చల్లదనం పెరుగుతుంటే కచ్చితంగా దీనిని రిపేర్ చేయించడం మంచిది. నీరు కారడం.. ఇది కూడా ఓ ముఖ్య కారణం. ఏసీ నుంచి నీరు కారడం కరెక్ట్ కాదు. ఇది ఏసి కండిషనింగ్ యూనిట్ ప్రాబ్లమ్, కాబట్టి, ఇలా జరిగినప్పుడు కూడా వెంటనే ఏసిని రిపేర్ చేయించడం బెస్ట్. దుర్వాసన వస్తుంటే.. ఏసీ వాడినప్పుడు వాసన కొద్దిగా తేడా వస్తుందా.. అయితే దీనికి కారణం సిస్టమ్ సరిగ్గా పనిచేయకపోవడం. కాబట్టి, ఈ టైమ్‌లో కూడా వెంటనే రిపేర్ చేయించాలి. రూమ్ మొత్తం ఒకే టెంపరేచర్.. అదే విధంగా ఏసీ ఆన్ చేసినప్పుడు రూమ్ మొత్తం ఒకే టెంపరేచర్ ఉండాలి. అంతేకానీ, ఒక్కో చోట ఒక్కో టెంపరేచర్ ఉంటే ఆపరేటింగ్ సిస్టమ్‌లో ప్రాబ్లమ్ ఉన్నట్లే. కాబట్టి, ఆ సమయం లో కచ్చితంగా ఏసి రిపేర్ చేయించాల్సిందే. కరెంట్ బిల్ ఎక్కువగా రావడం.. అదే విధంగా, ఏసి వాడినప్పుడు సాధార ణంగా కరెంట్ బిల్ ఎక్కువగా వస్తుంటుంది. ఇది సాధారణమే కానీ, మొదట్లో వాడినప్పుడు తక్కువగా వచ్చి రానురాను ఎక్కువగా వస్తే.. కచ్చితంగా రిపేర్ చేయించాల్సిందే.



# మిక్సీలో అల్లం రుబ్బుతున్నారా..





అల్లం, మసాలాలు, కొబ్బరి తురుము, ఇడ్లీ, దోశ పిండి ఇలా ఏవైనా సరే ప్రిపేర్ చేయడానికి మిక్సీని ఎక్కువగా వాడతారు. అన్ని అవసరాలకి అనుగుణంగా మిక్సీలను వాడుతుంటారు. అందులో కూరగాయలు కట్ చేయడం, చపాతీ పిండిని కలిపేందుకు కూడా డిజైన్ చేస్తున్నారు. దీంతో చాలా మంది వీటిని వాడుతూ ఆ విధంగానే తమ పనని ఈజీ చేసుకుంటున్నారు. కానీ, ఇలా చేసేటప్పుడు కొన్నింటిని గమనించాలని చెబుతున్నారు నిపుణులు.
చపాతీ పిండి.. చాలా మంది పిండిని కలిపేందుకు కూడా మిక్సీలను వాడుతుంటారు. దీనికోసం ప్రత్యేకంగా అట్టా నీడర్ ఉంటుంది. అందుకోసం వేసి పిండిని మెత్తగా కలుపుతారు. కానీ, పిండి త్వరగానే కలిసిపోతుంది. కానీ, చేతితో కలిపినట్లుగా ఉండదు. దీనివల్ల చపాతీలు కూడా బాగా రావు. కాబట్టి, చేతితో కలపడం మంచిది.
వేడి వేడి ఫుడ్స్.. వేడి వేడి ఫుడ్స్.. అదే విధంగా కొన్నింటిని ఫ్రై చేసి అవి వేడిగా ఉండగానే మిక్సీలో వేస్తారు చాలా మంది. అలా ఎప్పుడు చేయకూడదు. దీని వల్ల జార్ త్వరగా పాడవుతుంది. అంతేనా, విరిగిపోతుంది కూడా. అలా కాకుండా వాటిని కాస్తా గోరువెచ్చగా అయ్యేవరకూ ఉండి ఆ తర్వాత వాటిని మిక్సీ పట్టాలి. అల్లం వెల్లుల్లి.. అల్లం వెల్లుల్లిని చాలా మంది మిక్సీ జార్‌లోనే వేస్తారు. ఇది అందరూ చేసేదేగా ఎందుకు వద్దు అనుకుంటున్నారా.. వీటిని ఎక్కువ పరిమాణంలో చేస్తే త్వరగా అయ్యేందుకు మిక్సీ వాడొచ్చు. అదే తక్కువగా చేస్తే వాటిని చిన్న జార్‌లో వేసే బదులు చిన్న రోలులో వేయాలి. ఎందుకంటే, తక్కువగా వేస్తే అది ఆ బ్లేడ్స్‌లోనే చాలా వరకూ ఇరుక్కుంటుంది. త్వరగా బయటికి రాదు వాసన కూడా వస్తుంది. కాబట్టి, అలాంటి మసాలాలని చేత్తో నూరుకుంటేనే మంచిది. ఫ్రోజెన్.. చాలా మంది ఫ్రోజెన్ ఫుడ్స్ వాడుతుంటారరు. వీటిని అప్పుడే ఫ్రిజ్ నుంచి తీసి మిక్సీలో వేస్తే అది మెత్తగా అవ్వడానికి చాలా టైమ్ తీసుకుంటుంది. దీని వల్ల బ్లేడ్స్ త్వరగా అరిగిపోతాయి. అందుకే అలా చేయొద్దు కూరగాయలు... చాలా మంది కూరగాయల్ని కూడా చాపర్‌లో వేస్తుంటారు. కానీ, అలా వేయకపోవడమే మంచిది. ఇవన్నీ ఒకే పరిమాణంలో ఉండాలని అనుకుంటారు కానీ, అందులో ఏమైనా చిన్న చిన్న బ్యాక్టీరియా, పురుగులు వంటివాటిని గమనించలేం. అదే విధంగా, అన్నింటిని చాపర్‌లోనే వేయకూడదని గుర్తుపెట్టుకోండి.




# ‘సృష్టి’ ఘటన..

## ఫెర్టిలిటీ సెంటర్లపై సర్కార్ కీలక నిర్ణయం

హైదరాబాద్: సరోగసీ పేరుతో మానవ అక్రమ రవాణాకు పాల్పడిన ‘సృష్టి’ ఫర్టిలిటీ సెంటర్ ఘటన తర్వాత తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలోని 381 ఫర్టిలిటీ సెంటర్లపై విస్తృత తనిఖీలు చేపట్టింది. ఈ తనిఖీల కోసం 35 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రతను పోలీసులు విచారిస్తున్నారు. ప్రభుత్వం ఇలాంటి అక్రమాలకు పాల్పడే ఇతర సెంటర్లపైనా కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది.

సరోగసీ పేరుతో మానవ అక్రమ రవాణాకు పాల్పడిన సికింద్రాబాద్ ‘సృష్టి’ ఫర్టిలిటీ సెంటర్ ఘటన రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన తెలంగాణ ప్రభుత్వం.. రాష్ట్రంలోని అన్ని ఫర్టిలిటీ సెంటర్లపై విస్తృత తనిఖీలు చేపట్టాలని నిర్ణయించింది. వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ తనిఖీలను పర్యవేక్షించడానికి వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ సంగీత సత్యనారాయణ నేతృత్వంలో 35 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫర్టిలిటీ సెంటర్లలో సోదాలు నిర్వహించి, నిబంధనలను పరిశీలించనున్నాయి.

తెలంగాణలో మొత్తం 381 ఐవీఎఫ్ సెంటర్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇందులో అత్యధికంగా హైదరాబాద్ పరిధిలోనే 157 సెంటర్లు ఉన్నాయి. ముందుగా జీహెచ్ఎంసీ పరిధిలో మూడు రోజుల పాటు తనిఖీలు చేపట్టనున్నారు. ఆ తర్వాత ఉమ్మడి జిల్లాల వారీగా మిగిలిన సెంటర్లను తనిఖీ చేస్తారు. ఈ తనిఖీల కోసం 29 అంశాలతో కూడిన ప్రత్యేక చెక్‌లిస్ట్‌ను రూపొందించారు. ఫర్టిలిటీ సెంటర్ల లైసెన్సులు, రికార్డులు, వైద్య విధానాలు, సరోగసీ నిబంధనల అమలు వంటి అంశాలను ఈ బృందాలు క్షుణ్ణంగా పరిశీలించనున్నాయి. తనిఖీల అనంతరం మూడు రోజుల్లోగా సమగ్ర నివేదికను సమర్పించాలని కమిషనర్ సంగీత సత్యనారాయణ అధికారులను ఆదేశించారు.

‘సృష్టి’ ఫర్టిలిటీ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నమ్రతను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. పోలీసులు నమ్రతను సుమారు 3-4 గంటల పాటు డీసీపీ పర్యవేక్షణలో విచారించారు. మొదట సమాధానం చెప్పడానికి మొండికేసిన ఆమె, ఆ తర్వాత తనకేం తెలియదు, అంతా సక్రమంగానే ఉంది అంటూ పొడిపొడిగా సమాధానాలు ఇచ్చారు. హైదరాబాద్‌లోని రోగులకు సంబంధించిన రికార్డులు మాయం చేయడంపై పోలీసులు ప్రశ్నించగా.. ఆచితూచి స్పందించినట్లు తెలిసింది. తన పేరు మీద క్లినిక్ నిర్వహించడం లేదని, వైద్యవృత్తిలో నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తున్నానని నమ్రత వాదించారు.

మొదటి రోజు విచారణ అనంతరం నమ్రతకు వైద్య పరీక్షలు నిర్వహించి, మహిళా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆమెను నేడు మరోసారి విచారించనున్నారు. ఈ ఘటనల నేపథ్యంలో, ఇలాంటి అక్రమాలకు పాల్పడే ఇతర సెంటర్లపైనా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది.

## థియేటర్స్ దగ్గర హడావుడి చేస్తే కేసులు

హైదరాబాద్: మన దేశంలో సినిమా స్టార్లకి విపరీతమైన క్రేజ్ ఉంటుంది. అభిమానులు వాళ్లని దేవుళ్లుగా భావిస్తారు. అయితే ఈ అభిమానం కొన్నిసార్లు ప్రమాదాలకు దారితీస్తోంది. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని థియేటర్లు కీలక నిర్ణయం తీసుకున్నాయి. థియేటర్ల దగ్గర బాణాసంచా కాలిస్తే కేసులు పెడతామని హెచ్చరిస్తున్నారు. గతేడాది జరిగిన ఒక సంఘటన వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. ఇక అభిమాన హీరో సినిమా విడుదలవుతుం దంటే.. థియేటర్స్ దగ్గర ఫ్యాన్స్ హడావుడి మాములుగా ఉండదు. భారీ కటౌట్లు, తోరణాలు, పాలాభిషేకాలు.. అబ్బో ఒక్కటేంటి.. డప్పుల మోతతో బాణాసంచా పేల్చి మరి హంగామా చేస్తారు. ఇక ప్రీమియర్ షోలు చూడటం కోసం టైం, డబ్బుల గురించి ఆలోచించకుండా తరలి వస్తుంటారు. అయితే ఈ అత్యుత్సా హం, అతి ప్రేమ వల్ల కొన్ని సందర్భాల్లో అనుకోని ప్రమాదాలు చోటు చేసుకుంటుం టాయి. ఆ తరవాత అందరూ బాధపడాల్సి వస్తుంది. ఈక్రమంలోని హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్ ప్రాంతంలోని థియేటర్లు కీలక నిర్ణయం తీసుకున్నాయి.

థియేటర్ వద్ద అలాంటి బాణాసంచా కాలిస్తే కేసులు పెడతామని హెచ్చరిస్తు న్నారు. హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్‌లో సినిమా థియేటర్ల దగ్గర బాణాసంచా కాల్చడంపై నిషేధం విధించారు. కాదని ఎవరైనా థియేటర్ల వద్ద బాణాసంచా పేల్చితే.. అలాంటి వారి మీద పోలీసు కేసులు పెడతామని.. థియేటర్ యాజమాన్యాలు హెచ్చరించాయి. గతేడాది డిసెంబర్ 4న జరిగిన ఒక ప్రమాద కర సంఘటన వల్ల థియేటర్ల యాజమాన్యం ఇలాంటి నిర్ణయం తీసుకున్నాయి. కొత్త సినిమాల ప్రీమియర్ షోల సమయంలో అభిమానులు చేసే హడావుడిని తగ్గించడానికి ఇలాంటి చర్యలు తీసుకుంటున్నట్లు వారు వెల్లడించారు.

ఈ హెచ్చరికలకు సంబంధించి థియేటర్ల ఆవరణలో వాల్‌పోస్టర్లు, బోర్డులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. బాణాసంచా కాలిస్తే పోలీసు కేసులు పెడతామని వాటిపై రాసి ప్రదర్శిం చారు. గతంలో అనగా జూనియర్ ఎన్టీఆర్ నటించిన దేవర సినిమా రిలీజ్ సందర్భంగా అభిమానులు ఇలానే బాణాసంచా కాల్చారు. నిప్పురవ్వలు విస్తరించి.. ఆ పక్కనే ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ కటౌట్‌కు నిప్పంటుకుని కాలిపోయింది. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూడటం కోసమే థియేటర్ల యాజమాన్యాలు ఇలాంటి చర్యలు తీసుకుంటున్నాయి.

# రూ.51 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం..

**రికార్డ్ సృష్టించిన నవోదయ విద్యార్థిని..**

తెలంగాణ: మంచిర్యాల జిల్లాలోని ఒక వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన రవీన.. తన అద్భుత ప్రతిభతో మైక్రోసాఫ్ట్‌లో కొలువు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచింది. జవహర్ నవోదయ విద్యాలయంలో చదివిన ఆమె.. ఐఐటీలో సీటు సంపాదించి, ఇప్పుడు ఏకంగా రూ. 51 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం సంపాదించింది. పేదరికం అడ్డుకాదని నిరూపించిన రవీన విజయగాథ ఎందరికో స్ఫూర్తిదాయకం. ఇంతకీ ఆమె ఎలా సాధించింది? దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

మంచిర్యాల జిల్లాకు చెందిన ఒక సాధారణ వ్యవసాయ కూలీల కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థిని.. తన ప్రతిభతో మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచ స్థాయి కంపెనీలో ఉద్యోగం సాధించి అందరినీ ఆశ్చర్యపరిచింది. కాగజ్‌నగర్ పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో చదువుకున్న రవీన అనే విద్యార్థిని.. ఈ ఏడాది రూ. 51 లక్షల వార్షిక వేతనంతో మైక్రోసాఫ్ట్‌లో ఉద్యోగానికి ఎంపికైంది. ఈ శుభవార్తను జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపల్ రేపాల కృష్ణ తెలిపారు.

**రవీన విద్యా ప్రస్థానం..**

రవీన విజయం ఎందరికో స్ఫూర్తినిస్తోంది. మంచిర్యాల జిల్లా, జన్నారం మండలం, ముడిమడుగు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు బదావత్ ప్రభాకర్-వనిత దంపతుల కుమార్తె రవీన. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం నుంచి వచ్చినా.. చదువుపై ఆమెకున్న ఆసక్తి, పట్టుదల ఆమెను ఉన్నత స్థానానికి చేర్చాయి. రవీన 6వ తరగతిలో జవహర్ నవోదయ



విద్యాలయంలో ప్రవేశం పొందింది. 12వ తరగతి వరకు అక్కడే కష్టపడి చదువుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. నవోదయ విద్యాలయాలు గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఆ తర్వాత 2022లో ఆమె దేశంలోనే ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థ అయిన ‘అలహాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ’లో ప్రవేశం పొందింది.

ఐఐటీ అలహాబాద్‌లో తన ఉన్నత విద్యను అభ్యసిస్తున్న రవీన, ఇటీవల అక్కడ నిర్వహించిన ప్రాంగణ నియామకాల (క్యాంపస్ ప్లేస్‌మెంట్స్)లో తన ప్రతిభను చాటుకుంది. ప్రపంచ దిగ్గజ టెక్ కంపెనీ అయిన మైక్రోసాఫ్ట్ నిర్వహించిన రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో ఆమె ఎంపికై.. సంవత్సరానికి రూ. 51 లక్షల భారీ వేతనంతో ఉద్యోగాన్ని దక్కించుకుంది. రవీన విజయం పట్ల ఆమె తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, సన్నిహితులు, తోటి విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దేశంలోనే అత్యంత కఠినమైన ప్రవేశ పరీక్షలైన జేఈఈ మెయిన్ , అడ్వాన్స్‌డ్ వంటి వాటిలో ఉత్తీర్ణత సాధించి ఐఐటీలో సీటు సంపాదించడమే గొప్ప విషయంగా భావిస్తారు. అలాంటి ఐఐటీ నుంచి మైక్రోసాఫ్ట్‌లో ఇంత భారీ ప్యాకేజీతో ఉద్యోగం సాధించడం నిజంగా అసాధారణ విజయం. ఈ విజయం తెలంగాణ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, ముఖ్యంగా బాలికలకు ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి స్ఫూర్తినిస్తుంది. పేదరికం ప్రతిభకు అడ్డుకాదని, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని రవీన నిరూపించింది. ఏపీలో ప్రభుత్వ టీచర్లకు అద్భుత అవకాశం.. రూ.20వేలు, ప్రశంసా పత్రం, పతకం ఇస్తారు.. దరఖాస్తు చేస్కోండి

ఇదిలా ఉండగా.. ఇటీవల క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో అత్యధిక ప్యాకేజీతో ఉద్యోగాలు సాధిస్తున్నవారి సంఖ్య పెరిగిపోతోంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి మొన్న జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూలో దాదాపు రూ.46 లక్షల భారీ ప్యాకేజీతో ఉద్యోగం సాధించాడు. ఇలా విద్యార్థులకు ప్రతిభ ఉంటే.. ఎంతటి ఉద్యోగం అయినా.. వాళ్ల కాళ్ల దగ్గర ఉండాల్సిందే అని అనడంలో ఇవే నిదర్శనాలు.



# ఉద్యోగులకు శుభవార్త.. వారి జీతాలు డబుల్

తెలంగాణ: ప్రభుత్వ ఉద్యోగులకు వరుస శుభవార్తలు అందుతున్నాయి. పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లు, డీఏ బకాయిల చెల్లింపుల తర్వాత, ఎన్నికల సంఘం ఉద్యోగులకు ఊహించని బహుమతి లభించింది. గత కొన్ని రోజులుగా తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులు వరుస శుభవార్తలు వింటున్నారు. కొన్నాళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లకు సర్కార్ ఆమోదం తెలిపింది. పలు శాఖల్లో ఉద్యోగులకు పదోన్నతుల లభించాయి. అలానే ఉద్యోగులకు బకాయి ఉన్న డీఏ చెల్లింపులకు కూడా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఉద్యోగులంతా ఫుల్లు ఖుషీలో ఉన్నారు. ఈ క్రమంలో మరో కీలక ప్రకటన వెలువడింది. ఆ ఉద్యో గుల జీతాలు రెట్టింపు చేస్తూ.. ఉత్తర్వులు జారీ అయ్యాయి.

ఎన్నికల సంఘం ఉద్యోగులకు శు భవార్త చెప్పింది. ఎలక్షన్స్‌లో భాగస్వా మ్యం అయ్యే బూత్ లెవల్ ఆఫీసర్ల వేతనాన్ని రెట్టింపు చేసింది. దీనికి సంబంధించి ఎన్నికల సంఘం ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. బీఎల్ఓలు, ఇతర సిబ్బంది చాలా శ్రమించారని.. అందుకే వారి వేతనాలు రెట్టింపు చేస్తూ నిర్ణయం తీసుకుంటున్నట్లు ప్రకటించింది. ఈమేరకు ఈసీ ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

ఎన్నికల సంఘం ఎక్స్ వేదికగా.. ‘పారదర్శకమైన ఓటర్ల జాబితాలు ప్రజాస్వామ్యానికి పునాది. దీనికోసం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు బూత్ లెవర్ ఆఫీసర్ల సూపర్‌వైజర్లు, బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓ)లు చాలా కష్టపడి పనిచేశారు.. చేస్తున్నారు. నిష్పాక్షికమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితాల తయారీలో వీరంతా కీలక పాత్ర పోషిస్తారు. అందువల్ల ఎన్నికల సంఘం వారి వేతనాలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది’ అని చెప్పుకొచ్చింది. ‘బీఎల్ఓల వార్షిక వేతనాన్ని రెట్టింపు చేయాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. ఓటర్ల జాబితాల తయారీ, సవరణలో పాల్గొన్న బీఎల్ఓల సూపర్‌వైజర్ల వేతనాన్ని కూడా పెంచాలని నిర్ణయించింది. వేతనాల పెంపుకు సంబంధించి 2015 చివరిసారిగా నిర్ణయం తీసుకున్నారు. మళ్లీ పదేళ్ల తర్వాత.. అనగా ఇప్పుడు వారి వేతనాలు పెంపుకు ఆదేశాలు జారీ చేశాము. అలానే తొలిసారి ఈఆర్ఓలు, ఏఈఆర్ ఓలకు కూడా గౌరవ వేతనం అందిస్తామని’ ఎన్నికల సంఘం జారీ చేసిన ప్రకటనలో పేర్కొంది.

తెలంగాణస్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ ఎన్నికల కోసం ఈసీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. బ్యాలెట్‌లో నోటా ముద్రణ, ఒక అభ్యర్థి ఒక్క పదవికే పోటీ చేయడంతో పాటు కుటుంబ సభ్యులందరికి ఒకే చోటు ఓటు వేసే అవకాశం కల్పించనున్నారు. దీంతో పాటుగా.. ఓటర్ జాబితాలో అనేక మార్పులు చేశారు. చనిపోయిన వారి పేర్లు తొలగించడమే కాక కొత్తగా ఓటర్లను చేర్చి నూతన జాబితాను రూపొందించారు. అలానే ఈసారి ఎంపీటీసీ పోలింగ్ కోసం పింక్.. అలానే జడ్పీటీసీ ఎలక్షన్ కోసం తెలుపు రంగు బ్యాలెట్ పేపర్లను ఎన్నికల అధికారులు సిద్ధం చేస్తున్నారు.

# పాతబస్తీ మెట్రో నిర్మాణ పనులపై కీలక అప్డేట్...

హైదరాబాద్: పాతబస్తీ మెట్రో నిర్మాణ పనులు వేగవంతమయ్యాయి. 7.5 కిలోమీటర్ల పొడవున నిర్మిస్తున్న ఈ మార్గానికి సంబంధించి స్తంభాల గుర్తింపు, ఆస్తుల సేకరణ పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే 380 ఆస్తులకు రూ. 360 కోట్ల పరిహారం చెల్లించారు. పాతబస్తీ మెట్రోతో పాటు, తెలంగాణ ప్రభుత్వం మరో మూడు కొత్త మెట్రో కారిడార్లకు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులు పూర్తయితే ట్రాఫిక్ సమస్య గణనీయంగా తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు.

హైదరాబాద్ పాతబస్తీ మెట్రో మార్గం నిర్మాణ పనులు వేగవంతమయ్యాయి. ఇందులో భాగంగా.. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రోరైల్ సంస్థ అధికారు లు స్తంభాలు నిర్మించాల్సిన ప్రాంతాలను గుర్తిస్తు న్నారు. మెట్రో స్తంభాల మార్కింగ్, నంబరింగ్ ప్రక్రి య చురుగ్గా సాగుతోంది. మెట్రో స్తంభాలను రహ దారి డివైడర్ ప్రాంతంలో రెండు మీటర్ల స్థలం లోనే నిర్మించనున్నారు. పునాదుల కోసం నాలుగైదు మీటర్ల వరకు తవ్వకాలు చేయాల్సి ఉంటుంది. అందువల్ల జీహెచ్ఎంసీ, విద్యుత్, జలమండలి అధికారులతో కలిసి మెట్రో అధికారులు భూగర్భంలో ఉన్న మురుగునీటి పైపులు, మంచినీటి పైపులు, విద్యుత్ కేబుళ్లను పరిశీలిస్తున్నారు. ఏమైనా అడ్డంకులు ఉంటే వాటిని పక్కకు జరిపే ఏర్పాట్లు చేస్తున్నారు.

ఈ మార్గంలో గతంలో సుమారు 1,100 ఆస్తులను సేకరించాల్సి ఉంటుందని అంచనా వేశారు. అయితే ఇప్పుడు అలైన్‌మెంట్ మార్పుల వల్ల వంద వరకు ఆస్తుల సేకరణ తగ్గే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. జులై 31 నాటికి, 380 ఆస్తులకు రూ. 360 కోట్ల పరిహారం చెల్లించారు. మిగిలిన ఆస్తుల సేకరణ పనులు కూడా వేగవంతం చేస్తున్నారు. ఈ పనులు పూర్తయిన తర్వాత పాతబస్తీ మెట్రో మార్గం నిర్మాణం పూర్తి స్థాయిలో ప్రారంభమవుతుంది. ఇది పాతబస్తీ వాసులకు రవాణా సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు, ట్రాఫిక్ సమస్యను కూడా తగ్గించగలదని అధికారులు భావిస్తున్నారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-కింద మూడు కొత్త కారిడార్లకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మొత్తం రూ. 19,579 కోట్ల అంచనా వ్యయంతో 86.1 కిలోమీటర్ల మేర ఈ మార్గాలను నిర్మించ నున్నారు. పాతబస్తీ మెట్రోను నుండి చంద్రాయణగుట్ట వరకు నిర్మిస్తున్నారు. మ్మొత్తం పొడవు 7.5 కిలోమీటర్లు కాగా.. ఈ మార్గంలో సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్, షాలిబండ,



షంషీర్‌గంజ్, అలియాబాద్, ఫలక్‌నుమా వద్ద స్టేషన్లు నిర్మించనున్నారు. వీటితో పాటు, పాత మెట్రో ఫేజ్-కింద మరో ఐదు కారిడార్ల ప్రతిపాదనలు ఉన్నాయి. వాటికి కూడా డీపీఆర్‌లు సిద్ధమై, రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం లభించింది. కేంద్ర ప్రభుత్వ ఆమోదం రాగానే పనులు మొదలుపెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వీటిలో మియాపూర్ - పటాన్‌చెరు (13.4 కి.మీ), ఎల్‌బీ నగర్ - హయత్‌నగర్ (7.1 కి.మీ), రాయదుర్గం - కోకాపేట్ (5 కి.మీ), నాగోల్ - శంషాబాద్ (36.6 కి.మీ) ఉన్నాయి. ఈ కొత్త కారిడార్లన్నీ హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యను గణనీయంగా తగ్గిస్తాయని అధికారులు భావిస్తున్నారు.

# ప్రమాదంలో ఐటీ ఉద్యోగుల ఆరోగ్యం..

హైదరాబాద్: సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల పని ఒత్తిడి వల్ల అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని కేంద్ర మంత్రి జేపీ నడ్డా లోక్‌సభలో తెలిపారు. హైదరాబాద్ ఐటీ ఉద్యోగులపై జరిపిన అధ్యయనంలో 84 శాతం మందికి ఫ్యాటీ లివర్, 71 శాతం మందికి ఊబకాయం ఉన్నట్లు తేలిందన్నారు. ఈ సమస్యలను నివారించడానికి ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని కేంద్రం సూచించింది. ఇందుకోసం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మార్గదర్శకాలను కూడా జారీ చేసింది.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగులంటే వారానికి ఐదు రోజులే పనిచేస్తూ.. భారీ జీతాలు, విలాసవంతమైన జీవితం గడుపుతారనే అభిప్రాయం ఉంది. అయితే ఇది కేవలం నాణేనికి ఒక వైపు మాత్రమే. ఆకర్షణీయమైన జీతాలు, హైఫై లైఫ్ స్టైల్ ఉన్నప్పటికీ.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు అనేక రకాల ఒత్తిడికి, అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. డెడ్‌లైన్స్, ప్రాజెక్ట్ ఒత్తిళ్లు, రాత్రిపూట కూడా పని చేయాల్సి రావడం వంటి కారణాల వల్ల మానసిక ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. కంప్యూటర్ల ముందు గంటల తరబడి కూర్చోవడం వల్ల శారీరక శ్రమ లేక తీవ్ర అనారోగ్యం బారినపడుతున్నారు.

హైదరాబాద్‌లోని ఐటీ ఉద్యోగుల్లో ఫ్యాటీ లివర్



సమస్యలు అధికంగా ఉన్నాయని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జే.పీ. నడ్డా లోక్‌సభలో వెల్లడించారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన ఒక పరిశోధనలో 84 శాతం మంది ఐటీ ఉద్యోగులకు మెటబాలిక్ డిస్‌ఫంక్షన్-అసోసియేటెడ్ ఫ్యాటీ లివర్ డిసీజ్ ఉన్నట్లు తేలిందని, 71 శాతం మంది ఊబకాయంతో బాధపడుతున్నారని చెప్పారు. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు బదులిచ్చారు.

2025లో ‘నేచర్ సైంటిఫిక్ రిపోర్ట్స్ జర్నల్’ లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం.. హైదరాబాద్‌లోని 345 మంది ఐటీ ఉద్యోగుల్లో 118 మందికి (34.20%) మెటబాలిక్ సిండ్రోమ్ ఉందని, 290 మందికి (84.06%) కాలేయంలో కొవ్వు పేరుకుపోయిందని తేలింది. ఇది ఐటీ ఉద్యోగుల్లో తీవ్రతను సూచిస్తుంది. ఈ సమస్యపై కేంద్రం స్పందిస్తూ.. (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్) సహకారంతో ఇండియన్ మెటబాలిక్ అండ్ లివర్ డిసీజ్ ఫేజ్-1 కింద ఫ్యాటీ లివర్ వ్యాధికి సంబంధించిన ప్రాంతీయ ప్రమాద కారకాలను అధ్యయనం చేస్తున్నట్లు నడ్డా తెలిపారు. అలాగే, ఆరోగ్య మంత్రిత్వ శాఖ నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ నివారణ, నియంత్రణ కోసం జాతీయ కార్యక్రమం కింద కొన్ని మార్గదర్శకాలను జారీ చేసింది. ఐటీ ఉద్యోగులు అనారోగ్యం బారిన పడకుండా ఉండాలంటే.. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని చెప్పారు. జంక్ ఫుడ్స్, ఆయిల్ ఫుడ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, బరువును నియంత్రణలో ఉంచుకోవడం, చక్కెర, సంతృప్త కొవ్వు పదార్థాల వినియోగాన్ని తగ్గించాలన్నారు. అంతేకాకుండా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఈ మార్గదర్శకాల ప్రకారం ప్రజలకు అవగాహన కల్పించాలని, స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని, అవసరమైనవారిని సరైన వైద్య సలహాల కోసం పంపించాలని కేంద్ర ప్రభుత్వం కోరింది.



# ట్రైన్ హాల్ట్ స్టేషన్లు పెంపు.. తేదీల్లో కూడా మార్పులు..

చర్లపల్లి: రైల్వే ప్రయాణికుల రద్దీ దృష్ట్యా అధికారులు స్పెషల్ ట్రైన్స్ అనౌన్స్ చేస్తూ ఉంటారు. దీనిలో భాగంగా ప్రయాణికులు కూడా తేదీలను దృష్టిలో ఉంచుకొని ప్రయాణాలు చేస్తారు. అయితే అమృత్ భారత్ స్కీమ్‌లో భాగంగా చాలా వరకు రైల్వే స్టేషన్లలో పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. దీని వల్ల ప్రయాణికులకు ఇబ్బంది కలగకూడదని అధికారులు.. కొన్ని రైళ్లను వేరే రైల్వే స్టేషన్ నుంచి నడుపుతున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో కూడా అంతే. అక్కడ రద్దీ అధికంగా ఉంటుండగా.. చర్లపల్లి, నాంపల్లి, కాచీగూడ రైల్వే స్టేషన్ల నుంచి రైళ్లను నడుపుతు న్నారు. అయితే ఇక్కడ చర్లపల్లి నుంచి నడిచే ఓ స్పెషల్ వీక్లీ రైలును పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

రైల్వే ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని, అధికారులు ఎప్పటికప్పుడు ప్రత్యేక రైళ్లను (స్పెషల్ ట్రైన్స్) ప్రకటిస్తుంటారు. ఈ క్రమంలో.. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద అనేక రైల్వే స్టేషన్లలో జరుగుతున్న పునరుద్ధరణ పనుల కారణ ంగా, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా కొన్ని రైళ్లను ఇతర స్టేషన్ల నుంచి నడుపుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌లోని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రద్దీ అధికంగా ఉండటంతో, కొన్ని రైళ్లను చర్లపల్లి, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్ల నుంచి నడుపుతున్నారు. ఈ నేపథ్యంలో.. చర్లపల్లి నుంచి నడిచే ఒక ప్రత్యేక వీక్లీ రైలును పొడిగిస్తూ రైల్వే అధికారులు నిర్ణయం తీసుకున్నారు.

దక్షిణ మధ్య రైల్వే అధికారులు తాజాగా విడుదల చేసిన సమాచారం ప్రకారం, చర్లపల్లి - పాట్నా మధ్య నడిచే ప్రత్యేక వీక్లీ రైళ్లను పొడిగిస్తు న్నట్లు తెలిపారు. (03253) పాట్నా - చర్లపల్లి మధ్య నడిచే వీక్లీ స్పెషల్ రైలు.. ఇది ప్రతి సోమ వారం, బుధవారం నాడు నడుస్తుంది. ఈ రైలును ఈ నెల ఆగస్టు 4 నుంచి ఆగస్టు 29 వరకు జహ నాబాద్ వరకు పొడిగించి నడిపిస్తున్నట్లు రైల్వే అధికారులు స్పష్టం చేశారు. (07256) చర్లపల్లి - పాట్నా మధ్య నడిచే వీక్లీ స్పెషల్ రైలు.. ఇది ప్రతి శుక్రవారం నడుస్తుంది. దీనిని ఈ నెల ఆగస్టు 8 నుంచి ఆగస్టు 26 వరకు పొడిగించి నడిపిస్తున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. సికింద్రాబాద్, కాజీపేట, పెద్దపల్లి, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్, బల్లార్షా, నాగ్‌పూర్, గోండియా, దర్గ్, రాయ్‌పూర్, బిలాస్‌పూర్, జార్సీగూడ, రూర్కెలా, హతియా, రాంచి, బొకారో, గోమో, కొడెర్మా, జయా, జెహనా బాద్ వంటి ప్రధాన స్టేషన్లలో ఈ రైళ్లకు ఆగే సౌక ర్యం కల్పించారు. దీనివల్ల ఆయా ప్రాంతాల ప్రయా ణికులకు కూడా లబ్ధి చేకూరుతుంది. భారతీయ రైల్వేలు దేశవ్యాప్తంగా రైల్వే మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి అమృత్ భారత్ స్టేషన్ పథకాన్ని ప్రారంభించాయి. ఈ పథకం కింద, రైల్వే స్టేషన్లను ఆధునీకరించడం, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద అభివృద్ధి చెందుతున్న రైల్వే స్టేషన్లలో.. సికింద్రాబాద్, కాచిగూ డ వంటి ప్రధాన స్టేషన్లతో పాటు, వరంగల్, మహ బూబ్‌నగర్, నిజామాబాద్, కరీంనగర్, కొత్తగూడెం, ఆదిలాబాద్, భూపాలపల్లి, భద్రాచలం రోడ్డు, వికా రాబాద్ వంటి ముఖ్యమైన స్టేషన్లు ఉన్నాయి. ఈ స్టేషన్లలో వెయిటింగ్ హాల్స్, మెరుగైన ప్రవేశ మార్గా లు, ప్లాట్‌ఫామ్ సౌకర్యాలు, ప్రత్యేక సౌకర్యాలు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు, డిజిటల్ డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు.



# ఓజాస్ గంభీర వచ్చేశాడు!

పవన్ కళ్యాణ్ హీరోగా సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఓజీ' చిత్రం దసరాకు విడుదల కానుంది. ఈ సినిమాలోని 'ఫైర్ స్టార్మ్' అనే మొదటి పాటను చిత్ర బృందం విడుదల చేసింది. థమన్ సంగీతం అందించిన ఈ పాటలో శింబు పాడగా, తెలుగు, ఇంగ్లీష్, జపనీస్ భాషల కలయికతో లిరిక్స్ ఉన్నాయి. ఈ చిత్రం సెప్టెంబర్ 25న విడుదల కానుంది.

పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'ఓజీ' సుజీత్ దర్శకత్వంలో ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా తెరకెక్కుతోంది. ఇందులో ప్రియాంకా మోహన్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన పోస్టర్లు, గ్లింప్స్ సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేశాయి. దసరా స్పెషల్ గా థియేటర్లలోకి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్న ఈ మూవీ మ్యూజికల్ ప్రమోషన్స్ మొదలయ్యాయి. తాజాగా చిత్ర బృందం ఫస్ట్ సింగిల్ ని లాంచ్ చేశారు. ఓజీ నుంచి 'ఫైర్ స్టార్మ్' అంటూ సాగే ఫస్ట్ సాంగ్ లిరికల్ వీడియోని శనివారం సోషల్ మీడియా వేదికగా రిలీజ్ చేశారు. ఎస్.థమన్ కంపోజ్ చేసిన ఈ పాట ఫ్యాన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంటోంది. సినిమాలో పవన్ కళ్యాణ్ పోషిస్తున్న ఓజాస్ గంభీర పాత్రను ఎలివేట్ చేసేలా ఈ పాటని రూపొందించారు. హీరో శింబు పాడిన ఈ సాంగ్ లో తెలుగు, ఇంగ్లీష్, జపనీస్ కలబోసిన లిరిక్స్ వినిపించడం గమనార్హం.

# ఎప్పటికీ నేను మీ ఫ్యాన్ బాయ్‌నే..



'జవాన్' చిత్రానికి గాను షారుఖ్ ఖాన్ ఉత్తమ నటుడిగా, శిల్పా రావు ఉత్తమ గాయనిగా జాతీయ అవార్డులు గెలుచుకోవడంతో, దర్శకుడు అట్లీ సోషల్ మీడియాలో భావోద్వేగ లేఖ రాశారు. "షారుఖ్ సార్, ఈ ప్రయాణం లో మీతో భాగస్వామిగా ఉండడం గొప్ప అనుభూతి. నన్ను నమ్మి జవాన్ బాధ్యత ఇచ్చి నందుకు ధన్యవాదాలు. ఇది నా మొదటి ప్రేమ లేఖ మాత్రమే.. ఇంకా చాలా ఉంటాయి" అన్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది.

బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ , కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్లో వచ్చిన ' జవాన్ ' ఎంత పెద్ద బ్లాక్‌బస్టర్ అయిందో తెలిసిందే. రూ.వెయ్యి కోట్లకు పైగా కలెక్షన్లతో ఇండియన్ బాక్సాఫీస్‌ని షేక్ చేసింది. అందులో షారుఖ్ నటనకి, అట్లీ టేకింగ్‌కి ప్రేక్షకులు ఫిదా అయిపోయారు. స్టోరీ రొటీన్ కమర్షియల్ అంశాలతోనే ఉన్నా ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా తీయడంతో అట్లీ గ్రాండ్ సక్సెస్ అయ్యాడు. తాజాగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 71వ జాతీయ ఫిల్మ్ అవార్డులో ఈ చిత్రం సత్తా చాటింది. ఇక ఇదే మూవీలో 'చలేయా' పాట పాడిన సింగర్ శిల్పారావుకి జాతీయ ఉత్తమ గాయనిగా అవార్డు దక్కింది. ఈ సందర్భంగా ఆ చిత్ర దర్శకుడు అట్లీ సోషల్ మీడియా వేదికగా షారుఖ్ ఖాన్‌తో పాటు జవాన్ టీమ్‌కి శుభాకాంక్షలు చెబుతూ భావోద్వేగ లేఖ రాశారు. "జవాన్' చిత్రానికి షారుఖ్ సార్ జాతీయ అవార్డుకి ఎంపిక కావడాన్ని చూసి చాలా సంతోషంగా ఉంది. మీ ప్రయాణంలో భాగం కావడం నాకు భావోద్వేగంగానూ, స్ఫూర్తిగానూ అనిపిస్తోంది. నన్ను నమ్మి ఈ సినిమా ఇచ్చినందుకు ధన్యవాదాలు ఇది నేను నేను రాసిన నా తొలి ప్రేమలేఖ మాత్రమే కాదు ఇంకా చాలా ఉంటాయ్. అలాగే 'చలేయా' పాటతో ఉత్తమ గాయనిగా జాతీయ అవార్డు గెలుచుకున్న సింగర్ శిల్పా రావుకి అభినందనలు. ఈ సినిమా ప్రయాణంలో మాతో నడిచిన సంగీత దర్శకుడు అనిరుథ్, గౌరీ ఖాన్ మేడమ్, రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్, పూజా దాద్లానీ, గౌరవ్ వర్మ, కరుణ బద్వాల్, ఆలిఫ్ సర్, నా టీమ్ సభ్యులు జికె విష్ణు, లివింగ్‌స్టన్ రూబెన్, ముత్తురాజ్ తంగవేల్, కునాల్ రాజన్, నా దర్శకత్వ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నాను. నా జీవితంలో అత్యంత ముఖ్యమైన క్షణాల్లో ఇదీ ఒకటి. షారుఖ్‌కి దగ్గర కావడం ఆ దేవుడి దయలా అనిపిస్తోంది. ఒక ఫ్యాన్ బాయ్‌లా మీతో కలిసి పనిచేయడం, మిమ్మల్ని మాస్ మోడ్‌లో ప్రజెంట్ చేయడం దేవుడిచ్చిన వరంలా భావిస్తున్నారు. ఇంతకంటే ఎక్కువేమీ కోరుకోను. ఇది నాకు చాలా ఎక్కువ. ఎప్పటికీ నేను మీ బెస్ట్ ఫ్యాన్ బాయ్‌నే సార్. లవ్ యూ, లవ్ యూ, లవ్ యూ.' అంటే తన భావాలను, సంతోషాన్ని లేఖలో ప్రస్తావించాడు అట్లీ.

# మారువేషంలో రష్మిక..



విజయ్ దేవరకొండ, రష్మిక మందనల బంధంపై చాలాకాలంగా వార్తలు వస్తున్నాయి. ఇద్దరూ డేటింగ్ లో ఉన్నారని, త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారని ప్రచారం సాగుతోంది. ఇలాంటి టైంలో రిలీజైన 'కింగ్డమ్' సినిమా విజయం సాధించడంతో విజయ్ తో పాటుగా రష్మిక కూడా చాలా హ్యాపీగా ఉంది. సినిమా విడుదలకు ముందు ఎగ్జైట్మెంట్ తో ట్వీట్ చేసిన నేషనల్ క్రష్.. సినిమా చూసిన తర్వాత 'మనం కొట్టినం' అంటూ పోస్ట్ చేసింది. అయితే విజయ్ దేవరకొండని చూడటానికి రష్మిక మారువేషంలో వెళ్లిందనే విషయాన్ని నిర్మాత నాగవంశీ రివీల్ చేశారు.

టాలీవుడ్ హీరో హీరోయిన్లు విజయ్ దేవరకొండ, రష్మిక మందనల బంధం గురించి లెక్కలేనన్ని వార్తలు ప్రచారంలో ఉన్నాయి. ఆన్ స్క్రీన్ లో రొమాన్స్ చేసిన ఈ జంట.. ఆఫ్ స్క్రీన్ లో ప్రేమాయణం సాగిస్తున్నట్లుగా కొంతకాలంగా రూమర్స్ వినిపిస్తున్నాయి. ఎన్ని వార్తలు వచ్చినా వీరిద్దరూ ఇంతవరకూ తమ బంధాన్ని అధికారికంగా ప్రకటించలేదు. అలా అని పుకార్లను ఖండించనూ లేదు. కానీ ఒకరికొకరు సపోర్టుగా నిలుస్తుంటారు.. సోషల్ మీడియాలో ఒకరిని ఉద్దేశించి మరొకరు పోస్టులు పెడుతుంటడంతో వీరి మధ్య స్నేహానికి మించిన బంధం ఉందని సినీ అభిమానులు భావిస్తున్నారు. అయితే విజయ్ ని బిగ్ స్క్రీన్ మీద చూడటానికి రష్మిక పెద్ద రిస్క్ చేసినట్లు తెలుస్తోంది.

విజయ్ దేవరకొండ హీరోగా నటించిన 'కింగ్డమ్' సినిమా గురువారం వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయింది. దీనికి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. అక్కడక్కడా లోటు పాట్లు ఉన్నప్పటికీ, ఓవరాల్ గా సినిమా బాగుందనే మౌత్ టాక్ జనాల్లోకి వెళ్లిపోయింది. కలెక్షన్స్ కూడా బాగానే వస్తున్నాయి. ఈ విజయంతో విజయ్ ఫుల్ ఖుషీలో ఉన్నారు. అతనితో పాటుగా నేషనల్ క్రష్ రష్మిక మందన కూడా చాలా హ్యాపీగా ఫీల్ అవుతున్నారు. ఎదుకంటేఇది చాలా ఏళ్ల తర్వాత రౌడీ బాయ్ కి దక్కిన విజయం. అందుకే సోషల్ మీడియా వేదికగా తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

'కింగ్డమ్' విడుదలకు ముందు విజయ్ దేవరకొండలో ఫైర్ చూడటానికి జులై 31 వరకూ ఆగలేకపోతున్నానని ఎంతో ఎగ్జైట్మెంట్ ఎక్స్ లో పోస్ట్ పెట్టిన రష్మిక.. సినిమా రిలీజైన తర్వాత "మనం కొట్టినం" అంటూ ట్వీట్ చేశారు. "విజయ్.. నీకూ, నిన్ను ప్రేమించే వారందరికీ ఇది ఎంత కీలకమైందో నాకు తెలుసు" అని రాసుకొచ్చారు. దానికి రౌడీ బాయ్ స్పందిస్తూ మనం కొట్టినం అంటూ రెడ్ హార్ట్ ఎమోజీని పోస్ట్ చేశారు. ఈ పోస్టులు వీరిద్దరి మధ్య బంధం ఎంత బలమైందో చూపిస్తుందని నెటిజన్లు కామెంట్స్ చేశారు.

ఇక విజయ్ దేవరకొండ నటించే ప్రతీ సినిమా బ్లాక్ బస్టర్ కావాలని కోరుకునే రష్మిక మందన.. 'కింగ్డమ్' చిత్రాన్ని రిలీజ్ రోజే చూసేసిందట. అది కూడా మారువేషంలో థియేటర్లు వెళ్లి మరీ చూశారట. ఈ విషయాన్ని నిర్మాత సూర్యదేవర నాగవంశీ బయటపెట్టారు. పోస్ట్ రిలీజ్ ప్రమోషన్స్ లో భాగంగా విజయ్, నాగ వంశీ లేటెస్టుగా ఓ రౌండ్ టేబుల్ ఇంటర్వ్యూ చేశారు. ఈ సందర్భంగా రష్మిక పెట్టిన మనం కొట్టినం ట్వీట్ ప్రస్తావన వచ్చింది. దీంతో నాగవంశీ ఓపెన్ అయిపోయి విజయ్ కి రష్మిక ఎంత పెద్ద ఫ్యాన్స్ అనే విషయాన్ని వెల్లడించారు.

"హైదరాబాద్ లోని శ్రీరాములు థియేటర్లో కింగ్డమ్ సినిమా ప్రీమియర్ షో చూడటానికి రష్మిక చాలా ట్రై చేశారు. కానీ ఆమె వస్తే పబ్లిక్ తో ఇబ్బంది అవుతుందని అనుమతి ఇవ్వలేదు. దాంతో ఆవిడ దొంగతనంగా ఎవరికీ తెలియకుండా, మారువేషంలో భ్రమరాంబ థియేటర్ కు వెళ్లి సినిమా చూసి వచ్చారు. ఆవిడ విజయ్ దేవరకొండకి అంత పెద్ద. మీరేమో ఇంకా ట్వీట్ల దగ్గరే ఆగిపోయారు. ఇవన్నీ ఎవరికి తెలియదు చెప్పండి" అని నాగ వంశీ తెలిపారు. ఆ సమయంలో శుభవార్త ఎప్పుడు చెబుతారని మీడియా మిత్రులు అడగ్గా.. "ఫస్ట్ సినిమాని ఎంజాయ్ చేద్దాం" అంటూ దేవరకొండ విజయ్ నవ్వేశారు. ఎలాగూ విజయం దక్కింది కాబట్టి విజయ్ ఆ శు భవార్త ఏంటో చెప్తారేమో చూడాలి.



# వెలవెలబోయిన జులై బాక్సాఫీస్

జులై నెలలో విడుదలైన సినిమాలు బాక్సాఫీస్ వద్ద పెద్దగా సందడి చేయలేదు. చాలా సినిమాలు ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు. నితిన్ సినిమా 'తమ్ముడు' మరియు పవన్ కళ్యాణ్ నటించిన 'హరి హర వీరమల్లు' నిరాశపరిచాయి. ఓటీటీలో చూద్దాంలే అనుకున్నారేమో కానీ, మధ్యలో వచ్చిన చిన్నా చితక చిత్రాలను జనాలు పట్టించుకోలేదు. అయితే, నెలాఖరులో వచ్చిన విజయ్ దేవరకొండ 'కింగ్డమ్' మాత్రం మంచి టాక్ తెచ్చుకొని కాస్త ఊరటనిచ్చింది. మరి ఆగస్టు నెలలో బాక్సాఫీస్ కళకళలాడుతుందో లేదో చూడాలి.

జులై బాక్సాఫీస్ ముగిసిపోయింది. ప్రతీ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు కొత్త కొత్త సినిమాలు వచ్చాయి కానీ.. వాటిల్లో ఆకట్టుకున్న చిత్రాలు మాత్రం చాలా అంటే చాలా తక్కువ ఉన్నాయి. మే నెలతో కంపేర్ చేసి చూస్తే, జులైలో సక్సెస్ రేట్ దారుణంగా పడిపోయింది. గడిచిన నెల రోజుల్లో స్ట్రెయిట్ తెలుగు సినిమాలు, చిన్నా చితక డబ్బింగ్ చిత్రాలు అన్నీ కలుపుకొని దాదాపు 20కి పైగా థియేటర్లలో రిలీజ్ అయ్యాయి. కానీ బాక్సాఫీస్ దగ్గర యునానిమస్ గా బ్లాక్ బస్టర్ గా నిలిచిన సినిమాలు మాత్రం లేవు. కాకపోతే నెలాఖరున వచ్చిన 'కింగ్డమ్' పాజిటివ్ టాక్ తెచ్చుకోవడం కలిసొచ్చిందని చెప్పాలి.

జూన్ చివరి వారంలో రిలీజైన 'కన్నప్ప' సినిమా జులై మొదటి వారంలో ఓ మోస్తరు వసూళ్లను రాబట్టింది. జులై 4న 'తమ్ముడు' సినిమా ఆడియన్స్ ముందుకు వచ్చింది. నితిన్ హీరోగా, దిల్ రాజు నిర్మాణంలో శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందిన చిత్రమిది. వరుస ఫ్లాప్స్ లో ఉన్న నితిన్.. ఈ మూవీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అయితే ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర పెద్ద ఫెయిల్యూర్ గా నిలిచింది. మినిమమ్ ఓపెనింగ్స్ కూడా రాబట్టలేకపోయింది.

బొమ్మరిల్లు సిద్దార్థ్ నటించిన తమిళ డబ్బింగ్ సినిమా ఇది. విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈ చిత్రానికి కలెక్షన్స్ మాత్రం పెద్దగా రాలేదు. ఇక బిగ్ బాస్ ఫేమ్ గౌతమ్ కృష్ణ నటించిన 'సోలో బాయ్'.. నవీన్ చంద్ర 'షో టైం' సినిమాలు కూడా జులై 4వ తేదీనే విడుదలయ్యాయి. ఇలా వచ్చి అలా వెళ్లిపోయాయి. వీటితో పాటుగా 'లోపలికి రా చెప్తా' అనే చిన్న సినిమా వచ్చింది కానీ.. ఆ విషయం కూడా ఎవరికీ తెలియలేదు.

### ఓ భామ.. వర్జిన్ బాయ్స్..

ఫస్ట్ వీక్ లో మొదలైన పరాజయాల పరంపర రెండో వారంలోనూ కొనసాగింది. జులై 11న విడుదలైన సుహాస్ 'ఓ భామ అయ్యో రామ' నిరాశ పరచగా.. ఆర్కే సాగర్ 'ది 100' సినిమాకి టాక్ బాగున్నా థియేటర్లకు జనాలు రాలేదు. డబ్బుల వర్షం కురిపిస్తామని చెప్పినా, ఐఫోన్ గిఫ్టుగా ఇస్తామని ప్రకటించినా 'వర్జిన్ బాయ్స్'ని ఎవరూ పట్టించులేదు. అదే రోజున 'దీర్ఘ ఆయుష్మాన్ భవ', 'పరమపద సోపానం' వంటి మరో రెండు సినిమాలు వచ్చినా, ఎవరూ అటు వైపు చూడలేదు.

### వైరల్ కాలేకపోయిన 'జూనియర్'..

మూడో వారంలో జులై 18న వచ్చిన 'జూనియర్' సినిమా విడుదలకు ముందే జనాల దృష్టిని ఆకర్షించింది. గాలి జనార్థన రెడ్డి కొడుకు కిరీటి రెడ్డి, శ్రీలీల, జెనీలియా నటించిన సినిమా ఇది. దేవిశ్రీ ప్రసాద్ కంపోజ్ చేసిన 'వైరల్ వయ్యారి' సాంగ్ వైరల్ అవ్వడం, ఎస్.ఎస్ రాజమౌళి కూడా ప్రమోషన్స్ లో పాల్గొనడంతో రిలీజ్ రోజు ప్రేక్షకులు థియేటర్లకు వచ్చారు. కానీ రొటీన్ సినిమా కావడంతో ఎక్కువ రోజులు నిలబడలేకపోయింది. 'మై బేబీ', 'కొత్తపల్లిలో ఒకప్పుడు', 'పోలీసువారి హెచ్చరిక' లాంటి సినిమాలొచ్చాయి కానీ, వేటికవే ఫ్లాపులుగా మిగిలాయి.

### నిరాశ పరిచిన వీరమల్లు..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన 'హరి హర వీరమల్లు' సినిమా జులై 27న విడుదలైంది. అయితే భారీ అంచనాల మధ్య థియేటర్లలోకి వచ్చినా ఈ సినిమాకి మిశ్రమ స్పందన లభించింది. అయినా సరే పవన్ క్రేజ్ వల్ల మంచి ఓపెనింగ్స్ వచ్చాయి.

కానీ ఫస్ట్ వీకెండ్ తర్వాత ఆక్యుపెన్సీ దారుణంగా పడిపోయింది. దీంతో పవన్ కెరీర్ లో 'అజ్ఞాతవాసి' రేంజ్ పరాజయంగా నిలిచిపోయిందని ట్రేడ్ వర్గాలు పేర్కొన్నాయి. అయితే తర్వాతి రోజు వచ్చిన 'మహావతార్ నరసింహ' సినిమాకి హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. రోజు రోజుకు స్క్రీన్స్ పెంచుకుంటూ వెళ్ళింది.

### హిట్ టాక్ తెచ్చుకున్న కింగ్డమ్..

విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిన 'కింగ్డమ్' సినిమా జులై 31న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తొలి రోజు హిట్ టాక్ సొంతం చేసుకుంది. ఫస్ట్ డే వరల్డ్ వైడ్ గా రూ.39 కోట్లు కలెక్ట్ చేసినట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇది ఎక్కడా దాకా వెళ్లి ఆగుతుందనేది మరో రెండు రోజుల్లో తేలిపోతుంది.

ఓవరాల్ గా జులైలో బాక్సాఫీస్ దగ్గర పెద్దగా సందడి కనిపించలేదనే చెప్పాలి. కాకపోతే చివర్లో వచ్చిన కింగ్డమ్ కాస్త ఊపిరిపోసింది. మరి ఆగస్టులో టాలీవుడ్ బాక్సాఫీస్ పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి.


# మీ ఆడోళ్లని అంటే ఊరుకుంటారా..



సినీనటి అనసూయ భరద్వాజ్ మళ్లీ వార్తల్లోకి ఎక్కింది. బహిరంగ వేదికగా వేలాది మంది చూస్తుండగా 'చెప్పు తెగుద్ది' అంటూ కొందరు యువకులకి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. న్యూస్ రీడర్‌గా ప్రస్థానం మొదలుపెట్టి బుల్లితెర యాంకర్ నుంచి సినీనటిగా మారిన అనసూయ నిత్యం ఏదొక రకంగా ట్రోల్‌కి గురవుతుంటుంది. ఆమె ధరించే దుస్తులు, స్టైల్ పట్ల కొందరు అభిమానాన్ని వ్యక్తం చేస్తుంటే, మరికొందరు విమర్శలు చేస్తుంటారు. ఇద్దరు పిల్లల తల్లివి నీకు ఎక్స్‌పోజింగ్ అవసరమా అంటూ కొందరు నెటిజన్లు ఆమెను దుర్భాషలాడుతుంటారు. ఇక ఆమె పెట్టే పోస్టులు, వీడియోలే కాదు కామెంట్స్ కూడా సరే వైరల్ అవుతుంటాయి. తనపై ఎంత ట్రోలింగ్ జరిగినా అనసూయ అస్సలు భయపడదు. తనను విమర్శించేవాళ్లకు అదే స్థాయిలో సమాధానం ఇస్తుంటుంది. సోషల్ మీడియాలో భారీ నెగిటివిటీని ఎదుర్కొనే అనసూయ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తన గురించి అడ్డదిడ్డంగా మాట్లాడితే ఊరుకోనని.. అందుకే 30 లక్షల మంది ఫాలోవర్లని బ్లాక్ చేశానని తెలిపింది. నీ అకౌంట్‌ని ఫాలో అయ్యేవారే తక్కువ.. అలాంటి 30లక్షల మందిని ఎలా బ్లాక్ చేశావంటూ నెటిజన్లు మళ్లీ ట్రోలింగ్ మొదలుపెట్టారు. తన గ్లామర్‌తో ఎంతోమందిని అభిమానులుగా చేసుకున్న అనసూయ అటు సినిమాలు, ఇటు ప్రమోషన్లతో రెండుచేతులా సంపాదిస్తుంటుంది. తెలుగు రాష్ట్రాల్లో అనేక షాపింగ్ మాల్స్ ఓపెనింగ్‌కి ఆమెను ఆహ్వానిస్తుంటారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఆమె ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా మార్కాపురంలో ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్‌కి వెళ్లింది. అక్కడికి వచ్చిన వారిని ఉద్దేశిస్తూ అనసూయ మాట్లాడుతుండగా ముందు వరుసలో ఉన్న కొందరు ఆకతాయిలు ఆమెను కామెంట్లు చేశారు. దీంతో చిర్రెత్తుకొచ్చిన ఆమె 'చెప్పు తెగుద్ది.. మీ ఇంట్లో అమ్మ, చెల్లి, భార్య, కుటుంబ సభ్యులను ఇలాగే కామెంట్లు చేస్తే ఊరుకుంటారా.. ఎదుటి వాళ్లకి మర్యాద ఇవ్వడం నేర్చుకోండి.. మీ ఇంట్లో నేర్పలేదా' అంటూ తీవ్రస్థాయిలో మండిపడింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

# పదేళ్ల కష్టానికి ప్రతిఫలం దక్కింది





సంచలన చిత్రం 'ది కేరళ స్టోరీ'కి రెండు జాతీయ అవార్డులు లభించాయి. ఉత్తమ దర్శకుడిగా సుదీప్తో సేన్, ఉత్తమ ఛాయాగ్రాహకుడిగా పసంతను మొహపాత్రో అవార్డులను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా సుదీప్తో సేన్ మాట్లాడుతూ, "ఈ అవార్డు పదేళ్ల ప్రయాణానికి గుర్తింపు. చిత్రాన్ని మొదట మత పరంగా చూశారు కానీ రిలీజ్ అయ్యాక అందరికీ కనెక్ట్ అయ్యింది. థియేటర్, ఓటీటీలో భారీ స్పందన వచ్చింది. ఊహించిన దానికంటే ఎక్కువ విజయం సాధించింది' అని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన 71వ జాతీయ ఫిల్మ్ అవార్డులపై మిశ్రమ స్పందన లభిస్తోంది. అర్హత కలిగిన చిత్రాలకే అవార్డులు ఇచ్చారని కొందరు అంటుంటే.. మరికొందరేమో కొన్ని మంచి చిత్రాలను పట్టించుకోలేదని అంటున్నారు. ముఖ్యంగా మలయాళంలో పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన 'ఆడు జీవితం' చిత్రానికి కనీసం ఒక్క అవార్డు కూడా ఇవ్వకపోవడంపై కొందరు మండిపడుతున్నారు. ఈసారి అవార్డులు ప్రతిభను చూసి కాకుండా పైరవీలతో ఎక్కువగా ఇచ్చినట్లు అర్థమవుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని సినిమాలకు అవార్డులు ఇవ్వనందుకు విమర్శలు వినిపిస్తుంటే.. ఓ చిత్రానికి రెండు అవార్డులు రావడం కాంట్రవర్శీగా మారింది. అదే ' ది కేరళ స్టోరీ '. ఈ చిత్రానికి సంబంధించి ఉత్తమ దర్శకుడిగా సుదీప్తో సేన్, ఉత్తమ ఛాయగ్రాహణం విభాగాల్లో పసంతను మొహపాత్రో అవార్డు సొంతం చేసుకున్నారు. ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వంపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ విమర్శలు గుప్పిస్తున్నారు. కేరళ రాష్ట్ర పరువు తీసేలా తెరకెక్కించిన ఈ చిత్రానికి అవార్డులు ఇవ్వడం సిగ్గుచేటన్నారు.

ఓ వైపు 'ది కేరళ స్టోరీ'కి అవార్డులు ఇవ్వడంపై ఇలాంటి కామెంట్స్ వినిపిస్తుండగా.. ఆ చిత్ర యూనిట్ మాత్రం హర్షం వ్యక్తం చేస్తోంది. తాము పడ్డ కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని అంటున్నారు డైరెక్టర్ సుదీప్తో సేన్.. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మా పదేళ్ల పోరాటానికి, కష్టానికి నిదర్శనం ఈ అవార్డు. జాతీయ ఉత్తమ చిత్రంగా అవార్డు వచ్చి ఉంటే ఇంకా సంతోషించేవాణ్ణి. ముందుగా దీన్ని ఓ మతానికి వ్యతిరేకంగా తీసిన సినిమా అనుకున్నారు. చూశాక చాలామంది తమ అభిప్రాయం మార్చుకున్నారు. దేశవ్యాప్తంగా ప్రేక్షకుల ఆదరణ వల్లే పెద్ద హిట్ అయింది. సినీ ప్రియులు ఈ చిత్రం గురించి ఇప్పటికే సోషల్‌మీడియాలో చర్చిస్తూనే ఉంటారు. ఓటీటీలోకి వచ్చే మరింత మందికి చేరువైంది. దాదాపు 35 వారాలు ఈ సినిమా టాప్ 10లో కొనసాగడం ప్రేక్షకులు మాపై చూపించిన ప్రేమకు నిదర్శనం. పదేళ్ల పాటు చేసిన పరిశోధనకు, పోరాటానికి దక్కిన ప్రతిఫలమే ఈ అవార్డు. తీస్తున్నప్పుడు ఇంతపెద్ద హిట్ అవుతుందని ఊహించలేదు' అని చెప్పుకొచ్చారు.

'ది కేరళ స్టోరీ' చిత్రానికి జాతీయ అవార్డులు రావడంపై హీరోయిన్ ఆదా శర్మ కూడా స్పందించారు. ' ఈ మూవీలో నటించడం నా అదృష్టం. తెరపై చూస్తున్నప్పుడు నేను కూడా ఎంతో భావోద్వేగానికి గురయ్యా. నాలాగే ఎంతోమంది ఆలోచనలో పడ్డారు. ఎంతోమంది ట్రోల్ చేసినా అవన్నీ పట్టించుకోకుండా ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. మా చిత్రానికి జాతీయ అవార్డులు రావడం ఎంతో సంతోషంగా ఉంది' అన్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,